# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ


విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక న్యూస్

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 శనివారం23 నవంబర్2024

Digital Edition


## సన్నరకం వడ్లకు బోనస్ వచ్చిందా..?



ప్రజా గొంతుక డెస్క్ ఒక రైతుకైనా సన్నరకం వడ్లకు బోనస్ వచ్చిందా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు అడిగారు. సకాలంలో మిల్లులు అనుసంధానం చేయకపోవడం, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం, గన్నీ బ్యాగులు ఇవ్వకపోవడం వల్ల ధాన్యం దళారుల పాలైందని హరీశ్రావు తెలిపారు. ఖమ్మం పర్యటనలో భాగంగా ఖమ్మం పత్తి మార్కెట్ను మాజీ మంత్రి హరీష్ రావు సందర్శించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రైతులకు కనీసం రూ.500 బోనస్ ఇవ్వాలని కూడా డిమాండ్ చేస్తున్నాం. దళారులు రూ.6,500కు పత్తి కొనుగోలు చేసి, సీసీఐ కేంద్రాలకు రూ.7,500కు అమ్ముతున్నారు. మిర్చి రైతులను కూడా ప్రభుత్వం తీవ్రంగా మోసం చేసింది. గత సంవత్సరం రూ.23,000 మద్దతు ధర వస్తే, ఈసారి రూ.13,000 కూడా రావడం లేదు. మాయమాటలు చెప్పి రైతులను నట్టేట ముంచడం మంచిది కాదు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్రావు మండిపడ్డారు.రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేశారు. రూ.15,000రైతు భరోసాను ఇవ్వమని మోసం చేశారు. రూ. 15,000 కౌలురైతులకు ఇస్తామని మోసం చేశారు. రూ.12,000 రైతుకూలీలకు ఇస్తామని మోసం చేశారు. రూ.500 బోనస్ ఇస్తామనికూడా మోసం చేశారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా,ప్రజా సమస్యలు పట్టించుకునే పరిస్థితిలో లేరు. ఒకరిపై ఒకరుపైచేయి కోసం పాకులాడడమే తప్ప, ప్రజా సమస్యల కోసంపనిచేయడం లేదు. 4 లక్షల మెట్రిక్ టన్నుల సన్నరగం వడ్లుఖమ్మం జిల్లాలో పండితే, ఇప్పటివరకు 19 వేల మెట్రిక్ టన్నులుమాత్రమే కొనుగోలు చేశారని హరీశ్రావు తెలిపారు.



## తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టం

ప్రజా గొంతుక డెస్క్ తెదేపా కార్యకర్తల ధైర్యాన్ని, వైకాపా నేతల పిరికితనాన్ని ప్రజలు గమనిస్తున్నారని మంత్రి నారాలోకేశ్ అన్నారు. గత ఐదేళ్లులో అక్రమ కేసులతో ఎంత వేధించినా తెదేపా శ్రేణులు ధైర్యంగా నిలబడ్డారని తెలిపారు. సోషల్మీడియాలో అసభ్య పోస్టులపై పోలీసులు ఇచ్చిన నోటీసులకే వైకాపా నేతలు రాజకీయ సన్యాసం అంటున్నారని ఎద్దేవాచేశారు. నాడు తెదేపా కార్యకర్తలు తప్పు చేయలేదు కాబట్టే అక్రమ కేసులను ధైర్యంగా ఎదుర్కొంటూ పోరాటం చేశారని వెల్లడించారు. తప్పు చేసిన ఏ ఒక్కరినీ ప్రభుత్వం విడిచిపెట్టదని మంత్రి స్పష్టం చేశారు. శుక్రవారం అసెంబ్లీ లాబీలో చిట్ చాట్ చేశారు. సామాజిక మాధ్యమాల్లో అసభ్య పోస్టులపై ప్రభుత్వం సీరియస్గా ఉందని పేర్కొన్నారు. వైకాపా అధినేత జగన్, ఆయన పార్టీ నాయకులు కమిటీల ఓటింగ్కు వస్తున్నారా? అని ఎమ్మెల్యేలను ఆరాతీశారు. బలం లేనప్పుడు పోటీ ఎందుకు పెట్టాలని ప్రశ్నించారు.అనంతరం పలువరు ఎమ్మెల్యేలతో మంత్రి లోకేశ్ చర్చించారు. జాగ్రత్తగా పని చేయమని బాధ్యతలను ఇస్తూ ఎక్కువ ఓట్లతో ప్రజలు మనల్ని గెలిపించారన్నారు. ఎమ్మెల్యేల వినతులపై లోకేశ్ స్వయంగా స్టేటస్ రిపోర్ట్ ఇచ్చారు. ఎమ్మెల్యే తనకు ఇచ్చిన ప్రతీ వినతిపత్రంలో ఎన్ని పరిష్కారమయ్యాయి? కాకపోతే అందుకు గల కారణాలు వివరిస్తూ స్టేటస్ రిపోర్ట్ ఇచ్చారు. కేంద్ర మంత్రులకు వినతిపత్రం ఇస్తే వారు సమాధానం ఇస్తున్న విధానాన్ని ఇక్కడా అమలు చేస్తున్నామని వెల్లడించారు. రానున్న రోజుల్లో ఈ విధానాన్ని మరింత పటిష్ఠం చేస్తామన్నారు. భిన్నాభిప్రాయాలు వస్తున్నాయని ఎమ్మెల్యేలు మంత్రి దృష్టికి తెచ్చారు. పైలట్ ప్రాజెక్టుగా మాత్రమే ప్రస్తుతం దీన్ని అమలు చేస్తున్నామని, వస్తున్న ఫీడ్ బ్యాక్కు తగ్గట్లు నిర్ణయాలను మార్చుకుంటామని తెలిపారు. విద్యార్థుల్లో శారీరక, మానసిక వికాసం పెంచేలా స్పోర్ట్స్ యాక్టివిటీస్ పెంచుతామని మంత్రి లోకేశ్ తెలిపారు.

## స్పీకర్ దే తుది నిర్ణయం...

ప్రజా గొంతుక డెస్క్ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్పై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. తగిన సమయంలో నిర్ణయం తీసుకునే హక్కు స్పీకర్కు ఉందని సూచించింది. అనర్హత పిటిషన్లపై 10వ షెడ్యూల్ ప్రకారం నిర్ణయం తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును హైకోర్టు డివిజన్ బెంచ్ కొట్టివేసింది. స్పీకర్కు టైమ్ బాండ్ లేదని ధర్మాసనం పేర్కొంది. పదో షెడ్యూల్ ప్రకారమే నిర్ణయం తీసుకోవాలని కోర్టు ఆదేశించింది. తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్కు సూచించింది. కాగా, పార్టీ ఫిరాయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసిన కేసులపై సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ అసెంబ్లీ కార్యదర్శి వి.నరసింహాచార్య దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టు శుక్రవారం విచారణ జరిపి తీర్పు వెలువరించింది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావులపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ నేతలు పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే.



## నా బిడ్డలపై ప్రమాణం చేస ప్రభాస్ ఎవరో తెలియదు




ప్రజా గొంతుక డెస్క్బిడ్డలపై ప్రమాణం చేసి చెబుతున్నా..ఈ రోజుకు నాకు ప్రభాస్ అంటే ఎవరో తెలియదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. తనపై తప్పుడు ప్రచారం జరుగుతోందని ఏ రోజైతే కేసు పెట్టానో ఆ రోజే నేను ప్రభాస్‌ను ఇంత వరకు చూడలేదని చెప్పాను.ఈ రోజుకు కూడా తను ప్రభాస్ అంటే ఎవడో తెలియదు. ఈ రోజుటికి కూడా అదే చెబుతున్నా. ఆ రోజు నా బిడ్డలపై ప్రమాణం చేసి చెప్పాను. తనకు ప్రభాస్‌తో సంబంధం లేదని, ఈ రోజు కూడా ప్రమాణం చేసి చెబుతున్నా అని వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ జగన్‌కు ఇవన్నీ తెలిసి కూడా తనకు క్యారెక్టర్ లేనట్టు, తనకు ప్రభాస్‌తో సంబంధం ఉన్నట్టు గత ఐదేళ్లల్లో మీ సైతాన్ సైన్యం చేత ప్రాపంగా చేయించలేదా అని జగన్‌ను నిలదీశారు. ఇదా చెల్లెలపై ఉన్న ప్రేమ అని జగన్‌ను ప్రశ్నించారు.రాజకీయాల కోసం ఏదైన చేయడానికి జగన్ సిద్ధపడుతారని మండిపడ్డారు. మీకు మీరే సాటని జగన్‌పై ధ్వజమెత్తారు. బాలకృష్ణ ఇంటి నుంచి, ఆ ఐపీ అడ్రెస్ నుంచి తనపై తప్పుడు ప్రచారం జరిగిందని, కేసు పెట్టానని, కావాలంటే తన మాటాల్లోనే వినండి అని జగన్‌మోహన్‌రెడ్డి చాలా ఎంటర్‌టెయినింగ్ గా ఒక వీడియో క్లిప్‌ను కూడా వేయడం జరిగింది. చాలా సంతోషం. కానీ నీకు నిజంగానే చెల్లెలు మీద ప్రేమ ఉంటే.. చెల్లెపైన తప్పుడు ప్రచారం జరిగింది అని మీరు నమ్మి ఉంటే, మీకు తెలిసి ఉంటే.. ఆ హిస్టరీ జరిగిన తర్వాత మీరు ఐదేళ్లు సీఎంగా ఉండి ఏమి గాడిదలు కాసారని జగన్‌ను నిలదీశారు. ఎందుకు బాలకృష్ణ మీద విచారణ జరపలేదని ప్రశ్నించారు. చెల్లెలు మీద ఇప్పుడు ప్రేమున్నట్లు మాట్లాడుతూన్నారే.. ఏ ఇష్యూ మీద బాలకృష్ణ బిల్డింగ్ నుంచి ప్రభాస్‌కు తనకు సంబంధం ఉందని ప్రచారం జరిగిందో, దానిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. అదే ఇష్యూని మీ సాతాను సైన్యం సోషల్ మీడియాలో వాడుకోలేదా అని నిలదీశారు. నాపై తప్పుడు ప్రచారం జరుగుతోందని ఏ రోజైతే కేసు పెట్టానో ఆ రోజే నేను ప్రభాస్‌ను ఇంత వరకు చూడలేదని చెప్పానని షర్మిల స్పష్టం చేశారు.



## పిచ్చకుంట్ల అనే పదం

### వాడితే క్రిమినల్ కేసు పెడుతాం

**ప్రజా గొంతుక డెస్క్**

రాజకీయ నాయకులు గానీ, ఇతర కులాలు ఎవరైనా పిచ్చకుంట్ల అనే పదం వాడితే వారిపై క్రిమినల్ కేసులు పెడతాం. ఇందుకు ప్రభుత్వం నుంచి త్వరలో ఉత్తర్వులు కూడా ఇస్తామని రాష్ట్ర బీసీ కమిషన్ తెలిపారు.రాజకీయ నాయకులు గానీ, ఇతర కులాలు ఎవరైనా పిచ్చకుంట్లఅనే పదం వాడితే వారిపై క్రిమినల్ కేసులు పెడతాం. ఇందుకు ప్రభుత్వం నుంచి త్వరలో ఉత్తర్వులు కూడా ఇస్తామని రాష్ట్ర బీసీ కమిషన్ నిరంజన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పిచ్చకుంట్ల అనే పేరు పిలవడం మానేసి వంశరాజ్ పేరు మాత్రమే పిలవాలని బీసీ కమిషన్కు విజ్ఞప్తులు వచ్చాయన్నారు. వాటన్నింటిని క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదికిస్తామని ఆయన తెలిపారు.కాగా, రాష్ట్ర బీసీ కమిషన్ శుక్రవారం మహబూబ్నగర్ జిల్లాలో పర్యటిస్తున్నది. తెలంగాణ రాష్ట్రంలో సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల స్థితిగతుల అధ్యయనంలో భాగంగా మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో బి.సి. కమిషన్ చైర్మన్ జి.నిరంజన్, సభ్యులు రాపోలు జయ ప్రకాష్, తిరుమల గిరి సురేందర్, బాలలక్ష్మి బహిరంగ విచారణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు పాల్గొన్నారు.

# పేదల ఫీజు గోడు తిరిగేది ఎన్నడు

స్కాలర్షిప్ రాక అంధకారంలో విద్యార్థుల భవిష్యత్తు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజు
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్





తెలంగాణ రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలను పట్టించుకోకుండా పాలన కొనసాగుతుందని,6300 కోట్లు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు అన్నారు. శుక్రవారం రోజున చౌటుప్పల్ మండల కేంద్రంలో అరవిందో జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ సభ్యత క్యాంపియన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ మాదిరిగానే ఈ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరించిందని తెలిపారు. మూడు సంవత్సరాలుగా స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్ రాక విద్యార్థులు అల్లాడిపోతున్నారని తెలిపారు. మూడు సంవత్సరాల నుంచి 6300 కోట్లు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయి,పత్రికా ప్రకటనకే పరిమితం అవుతున్న ఈ ప్రభుత్వం హామీల విషయంలో శూన్యం ప్రదర్శిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ప్రైవేట్ యాజమాన్యాలు కళాశాలల బందు చేసే పరిస్థితి నెలకొన్నదని తెలియజేశారు. విద్యార్థులు రోడ్లపై నిరసన కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణలో విద్యార్థుల సమస్యల గోడును వినేది ఎవరని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యారంగ సమస్యలను ఫీజు రియంబర్స్ స్కాలర్షిప్లను విడుదల చేయాలని కోరారు, లేనియెడల జిల్లాలో ఎక్కడికక్కడ మంత్రులను ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని హెచ్చరించడం జరుగుతుంది , ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ మండల ఉపాధ్యక్షులు తిగుళ్ల శ్రీనివాస్, నాయకులు శ్రవణ్,అజయ్,నందు,బన్నీ,శిరీష,పల్లవి,రాధిక తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా శిక్షణను పూర్తి చేసుకున్న 149 మంది ఎస్సీటీపీసి కానిస్టేబుళ్ళు.

ప్రజలకు అంకిత భావంతో సేవలు అందిస్తూ వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలి.
మెదక్ జిల్లా ఎస్ పి ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్ ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిధి):





సమాజం పట్ల విశ్వసనీయత పెంపొందించేలా ప్రజాసేవకు అంకితం కావనీతి నిజాయితీలతో విధులను నిర్వర్తించాలి,చట్టాన్ని ఉల్లంఘించకుండా రాజ్యాంగ ధర్మాన్ని పాటిస్తూ విధులను నిర్వర్తించాలి,పోలీసు సేవలో ప్రతి ఒక్కరూ అంతర్భాగమే, పోలీసు వ్యవస్థలో విజయం సాధించాలంటే కుటుంబ సభ్యుల సహకారం తప్పనిసరి,జిల్లా ఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్,శుక్రవారం రోజు మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్, మాట్లాడుతూ.. మెదక్ జిల్లా నుండి పోలీస్ శాఖకు ఎంపికైన 149 మంది ఇందులో 52 మంది సివిల్ కానిస్టేబుళ్లు, 26 మంది సివిల్ మహిళా కానిస్టేబుళ్లు, 56 మంది సాయుధ ధళ కానిస్టేబుళ్లు, 15 మంది సాయుధ ధళ మహిళా కానిస్టేబుళ్లు, వివిద పోలీస్ శిక్షణ కేంద్రాలకు శిక్షణకు వెళ్ళి 9 నెలల కఠినమైన పోలీస్ శిక్షణ పూర్తి చేసుకుని ఈ రోజు జిల్లాకు రావడం జరిగిందని అన్నారు. సమాజానికి అత్యున్నతమైన సేవలు అందించే అవకాశం ఉన్న పోలీస్ శాఖలో చేరి శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు ఈ రోజు నుండి పోలీస్ శాఖలో పూర్తి భాధ్యతలు నిర్వహించేందుకు నియమించబడ్డారని అన్నారు. అప్పగించిన భాధ్యతలు సక్రమంగా సద్వినియోగం చేసుకొవాలని సూచించారు. ప్రధానంగా ప్రజల రక్షణ మన భాధ్యత అని, వారి హక్కులను, ఆత్మగౌరవం భంగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా పోలీస్ ఉద్యోగంలో క్రమశిక్షణ అనేది చాల ముఖ్యమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. నిత్యం పని వత్తిడి, ప్రతికూల పరిస్థితులలో భాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది కాబట్టి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఫిట్నెస్ చాల ముఖ్యమని అన్నారు. అదే విధంగా అవినీతి ఆరోపణలు లేకుండా, ప్రలోభాలకు గురికాకుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తే ప్రజలు అదరిస్తారని అన్నారు,పోలీసు శాఖలో ఉద్యోగం అంటేనే ఎన్నో సవాళ్ళతో కూడుకున్న ఉద్యోగం అని, శారీకంగా, మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే ఎలాంటి సవాల్లనైనా ఎదుర్కొనగలం అన్నారు. ఈ ట్రైనింగ్ అనంతరం కూడా రోజు వ్యాయామం చేసి ఫిట్ గా ఉండాలన్నారు. పోలీసు శాఖ అంటేనే క్రమ శిక్షణకు మారుపేరు అని, అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని ట్రైనీ కానిస్టేబుల్స్ కు సూచించారు. పట్టుదలతో శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు అంకిత భావంతో సేవలు అందిస్తూ వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. నేరాల నియంత్రణ , కొత్త టెక్నాలజీ వినియోగంలో తెలంగాణ రాష్ట్ర పోలీసులకు మంచి గుర్తింపు ఉన్నదని, చట్టబద్ధమైన పౌరులుగా మీ సేవలను చూసి సమాజం గౌరవించేలా ఉండాలని. పోలీసింగ్ కు ముఖ్యమైనది క్రమశిక్షణ అంతే కాకుండా పోలీస్ అంటేనే త్యాగనిరతి అని మీరు సమాజంలో నేరాలు కట్టడి చేస్తూ సమాజంలో చెడును నిర్మూలిస్తూ సమాజంలో పోలీస్ విధులు నిర్వహిస్తారు కాబట్టి మీరు చేసే ప్రతీ పనిని సమాజంలో ప్రతీ ఒక్కరు గమనిస్తుంటారని అందుకే మీరు మంచి నడవడికతో పోలీసు ప్రతిష్టను పెంపొందించడానికి కృషి చేయాలని తెలియజేశారు, మీ యొక్క సత్ప్రవర్తన, వ్యవహారశైలితో ప్రజల ఆత్మగౌరవానికి ఎలాంటి భంగము కల్పించకుండా పోలీసు శాఖ యొక్క పేరు ప్రతిష్టలను పెంచుతారని, ప్రతీ ఒక్కరు ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థకు కృషి చేయాలని మనసార భావిస్తానని అన్నారు. జిల్లాకు మరియు మన రాష్ట్రానికి మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా కోరారు,ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ శ్రీ. ఎస్. మహేందర్ , సాయుధ ధళ డిఎస్పీ శ్రీ. రంగ నాయక్, ఏ.ఓ శ్రీమతి మణి, సూపరింటెండెంట్ శ్రీ. వలియా నాయక్ గారు,ఆర్.ఐ శ్రీ. శైలేందర్ , శ్రీ. అల్తాఫ్, ఆర్. ఎస్.ఐలు శ్రీ.నరేష్ గారు, శ్రీ. మహిపాల్, మరియు మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ పారదర్శకంగా నిర్వహించాలి.

జిల్లాలో సామాజిక, ఆర్థిక, విద్య రాజకీయ, కుల సర్వే 91.31% పూర్తి 2,04,624 కుటుంబాలకు సర్వే చేయడం జరిగింది.కలెక్టరేట్ కార్యాలయం నుండి సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ పైసంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్
జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి):



శుక్రవారం సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ నిర్వహణపై సంబంధిత కంప్యూటర్ ఆపరేటర్స్, మండల అభివృద్ధి అధికారులు, మండల ప్రత్యేక అధికారులతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ ద్వారా తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సామాజిక ఆర్థిక రాజకీయ విద్య కుటుంబ సర్వే అత్యంత పారదర్శకంగా నిర్వహించామని, తుది దశకు చేరుకుందని డేటా ఎంట్రీ నిర్వహణలో సంబంధిత కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణ నిర్వహించడం జరిగిందని, చెప్పారు. డేటా ఎంట్రీ నిర్వహించేటప్పుడు కోడింగ్ విధానం పరిశీలించుకోవాలని, ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలన్నారు. ఇప్పటివరకు 91.31% సర్వే పూర్తయిందని తెలిపారు. డేటా ఎంట్రీ పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదించాల్సిన అవసరం ఉందని అన్నారు. మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్, ఎంపీ ఓస్ పటిష్ట ప్రణాళికల ద్వారా డేటా ఎంట్రీ నిర్వహణకు సహకరించాలన్నారు. ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ డేటా ఎంట్రీ నిర్వహణకు గాను 369 కంప్యూటర్ ఆపరేటర్లను నియమించుకొని త్వరితగతిన నమోదు ప్రక్రియ పూర్తి చేస్తామని చెప్పారు.ఈ టెలికాన్ఫరెన్స్లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న నల్గొండ జిల్లా డిఐఈఓను సస్పెండ్ చేయాలి

నల్లగొండజిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ డిమాండ్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నల్లగొండ: నవంబర్:22




హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న నల్గొండ జిల్లా డిఐఈఓను సస్పెండ్ చేయాలితక్షణమే రెగ్యులర్ మ్యాథమెటిక్స్ లెక్చరర్ ను నియమించాలి.ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ డిమాండ్హలియా.భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాగార్జున్ సాగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు పుస్తకాలు పట్టుకొని చదువుతూ నిరసన తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్షులు ఆకారపునరేష్ మాట్లాడుతూ హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సుమారు 120 మంది ఎంపీసీ పేద మధ్యతరగతి విద్యార్థులు వివిధ గ్రామాల నుండి వచ్చి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ పొందుతే నల్గొండ జిల్లా డిఐఈఓ ఈ కళాశాలలో కావాల్సిన గెస్ట్ ఫ్యాకల్టీ మ్యాథమెటిక్స్ పోస్టు ఇంటర్ బోర్డు కార్యాలయం కు ఖాళీ చూపించకుండా కళాశాల ప్రిన్సిపల్ పదే పదే గుర్తు చేసిన పట్టించుకోకుండా విద్యార్థులు చదువు నష్టపోవడానికి కారణమయ్యారు. గతంలో ఇక్కడ పనిచేసిన మ్యాథమెటిక్స్ గెస్ట్ ఫ్యాకల్టీని ఈ విద్యా సంవత్సరం జూన్ జూలై ,ఆగస్టు గత మూడు నెలలుగా కళాశాలకు వచ్చి సబ్జెక్టు చెప్పినప్పటికీ ఇక్కడ శాంక్షన్ పోస్ట్ లేకపోవడంతో ఆ యొక్క గెస్ట్ లెక్చరర్ కు మూడు నెలల వేతనం రాకుండా ఆ కుటుంబాన్ని రోడ్డున పడేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. నల్గొండ జిల్లా డిఐఈఓ అడ్మినిస్ట్రేటివ్ విషయంలో పూర్తిగా విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. నల్గొండ జిల్లాలో ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగితే డీఐఈఓ రూపంలో కళాశాలు నాశనం కావడానికి కంకణంకట్టుకున్నారు.హలియా కళాశాల విద్యార్థుల పరిస్థితి దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించలే అన్నట్టు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా హాలియా, నకిరేకల్, దేవరకొండ నార్కెట్పల్లి, మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్ల కొరత కొట్టొచ్చినట్టు కనబడుతుందని అన్నారు. ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను పరీక్ష ఫీజులు కట్టాలని ఈనెల 26 తేదీ పెట్టిన సందర్భంలో మరి కళాశాలలో లెక్చర్స్ లేకుండా విద్యార్థులు చదువు ఏ విధంగా ముందుకు పోతాయో రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని దీనికి బాధ్యత వహించి తక్షణమే నల్గొండ జిల్లా ఇంటర్ బోర్డు అధికారి డిఐఈఓ తక్షణమే వీధిలో నుండి తొలగించాలని ఆయా కళాశాలలో కావాల్సిన లెక్చరర్లు ను ఇంటర్ బోర్డు తక్షణమే నియమించాలని అన్నారు. పంతాలకు పట్టింపులకు పోయి పేద మధ్యతరగతి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల చదువులను రోడ్డుపాలు చేస్తే భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నిరంతరాయ ఉద్యమాలకు పూనుకుంటుందని అవసరమైతే జిల్లా కలెక్టర్ కార్యాలయం డి ఐ ఈ వోకార్యాలయను ముట్టడిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. తక్షణమే నల్గొండ జిల్లా కలెక్టర్ పేద మధ్యతరగతి విద్యార్థుల చదువుల దృష్ట స్పందించి విద్యార్థులకు కావాల్సిన లెక్చరర్లు ను నియమించాలని పేద మధ్యతరగతి విద్యార్థుల తరపున తమరికి విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్, వర్షిత్ నాగరాజ్ కార్తీక్ సిద్దు యశ్వంత్, చందు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి విద్యార్థికి శాస్త్రీయ వైఖరిని పెంపొందించే విధంగా గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమం

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
ప్రజా గొంతుక (మెదక్ ప్రతి నిది):





శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమం పై సంబంధిత ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథంతో ముందుకు పోవాలని, గ్రౌండ్ బేస్ లెర్నింగ్ విద్య పునాది గట్టిగా ఉంటే ముందు స్థాయి తరగతులలో ఉద్యోగార్ధనలో సమర్ధురాలుగా వారి ఎంచుకున్న రంగంలో నిష్ణాతులవుతారన్నారు. ప్రతి టీచరు క్రియేటివ్ గా ఆలోచించి పిల్లలకు వివిధ సబ్జెక్టులలో నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దే దృఢ సంకల్పంతో ప్రతి ఉపాధ్యాయుడు అంకుటిత దీక్షతో పనిచేయాలని చెప్పారు. ఇందుకోసం గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమం ముందుకు తీసుకు వచ్చామని ఈరోజు ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాల స్థాయిలో పాఠ్యాంశం యొక్క సారాంశం ను అర్థమయ్యే రీతిలో బట్టి యుజన్లో కాకుండా శాస్త్రవేత్తలు కనుగొన్న సూత్రాలను ఉద్దేశించి గ్రౌండ్ లెవెల్ లో వారితో చేయించాలన్నారు. తద్వారా విద్యార్థినీ విద్యార్థులు అర్థం చేసుకుని రాబోవు రోజుల్లో శాస్త్రీయ దృక్పథం కలిగిన , విజ్ఞానం విద్యార్థులుగా తయారవుతారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు మార్కులతోనే సరిపెట్టుకోకుండా నైపుణ్యాలతో కలిగిన విద్యను అందించాలని చెప్పారు గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమాన్ని 20 అంశాలతో రూపొందించామని చెప్పారు. అనేక అంశాలు విద్యార్థి భవిష్యత్తును నిర్ణయిస్తాయి. ఇది విద్య, పుస్తకాలు మరియు పాఠ్యాంశాల గురించి మాత్రమే కాదు. కానీ, విద్య యొక్క వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడంలో అనేక అంశాలు పరిగణలోకి వస్తాయని చెప్పారు,సైద్ధాంతిక మరియు పాఠ్యాంశాల ఆధారిత విద్య కాకుండా, అనేక అంశాలు విద్యార్థి యొక్క మొత్తం వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేయడంలో సహాయపడతాయన్నారుకార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎంఈఓ సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ రక్షణకు హోం మేడ్ డివైస్ అభినందించిన జిల్లా కలెక్టర్

ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 22



గుమ్మడిదల మండలం అన్నారం జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న కీర్తి పూజిత ఇన్స్పైర్ 2024 కు ఎంపికై సంగారెడ్డి లోని హై స్కూల్ లో నిర్వహిస్తున్న సైన్స్ ఎగ్జిబిషన్ కి మూడు రోజులపాటు హాజరు అయి మహిళ రక్షణకు హోం మేడ్ డివైస్ ని అలాగే చిన్న చిన్న పరికరాలతో గాలి వీచే దిశను తెలుసుకునే పరికరాన్ని అతి తక్కువ ధరతో ఇంట్లో దొరికే పరికరాలతో తయారుచేసి ప్రదర్శించారు వీటిని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ చూసి అభినందించారు ముందు ముందు భవిష్యత్తులో ఎంత ఎత్తుకు ఎదగాలని వారికి ఉత్సాహాన్ని నింపారు విద్యార్థులు మాట్లాడుతూ మేము మస్కిటో బ్యాట్ తో తయారు చేసాం కానీ దీనిని భవిష్యత్తులో పెన్ను సైజులో బయటకు వెళ్లే ప్రతి అమ్మాయి స్త్రీ వ్యక్తిగత రక్షణ కోసం హ్యాండ్ బ్యాగ్ లో పెట్టుకునే విధంగా అవసరమైనప్పుడు ఒంటరిగా ఉన్నప్పుడు ఫాలో అయినవారికి ఆటోలో కారులో రాత్రి సమయాల్లో ప్రయాణం చేసేటప్పుడు ఎవరైనా ఆకతాయిలు వెంబడించిన రెండు మూడు షాకులు ఇచ్చి చేరుకునే లోపల ఆ స్థలం నుంచి బయటపడవచ్చు సుమారుగా ఒకసారి 100 వోల్టుల శక్తితో షాక్ కొడుతుంది అని తెలిపారు వీరికి గైడెన్స్ గా బి మణికుమార్ ఎస్ ఏ పి హెచ్ వై ఎస్ సి ఐ క్లాస్ టీచర్ గా వాకిట శ్రీదేవి ఎస్ ఏ పి ఐ ఓ-ఎస్ సి ఐ మార్గ దర్శనం చేసి ఎక్సిబిషన్ కి తీసుకెళ్లడం అక్కడ పాల్గొనేలా చేయడం జరిగింది



# అల్లిపూర్ గ్రామంలో ఆర్థిక సాయం చేసిన మహేష్ గుప్తా.

శివంపేట ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 22 :

మెదక్ జిల్లా.శివంపేట మండలం,అల్లిపూర్ గ్రామానికి చెందిన మాజీ వార్డ్ మెంబర్ పుల్లేర యాదగిరి మరణించిన విషయం తెలుసుకున్న ఆపద్బాంధవుడు శివంపేట మండల తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా 5,000 వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తాళ్ల రఘు గౌడ్, మాజీ సర్పంచ్ వెంకటయ్య, మాజీ ఉప సర్పంచ్ నిమ్మల నరసింహులు, పెద్ద కృష్ణ,కర్ర సాయిలు,నిమ్మల కిష్టయ్య,నర్రా అశోక్ గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్




విద్యార్థులు ఒత్తిడి నుండి ఉపశమనం పొందేందుకు పోటీతత్వం పెంపొందించుకోవాలని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్,ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు.సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఏం సంప్రీత్, ఎస్ నిఖిల్, ఏం వశీకర్, శుక్రవారం రోజున మెదక్ జిల్లా మాసాయిపేట్ లో సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు విద్యార్థులు ఎంపికయ్యారు. విద్యార్థులను చైర్మన్ సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ లు అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు చదువులతో పాటు క్రీడలలో రాణించాలని, వివిధ స్థాయి పోటీలలో పాల్గొని విజయాల వైపు అడుగులు వేయాలని తెలిపారు. ఇష్టమైన క్రీడలను ఎంపిక చేసుకుని దానిలో నైపుణ్యాన్ని పొందాలని సూచించారు. తల్లిదండ్రులు సైతం వారి పిల్లలకు క్రీడల్లో శిక్షణ ఇప్పించి రాణించే ప్రోత్సాహం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ ,సతీష్ పాల్గొన్నారు.

## పద్మశాలీలను బీసీ ఏ గ్రూపులో చేర్చాలి సామాజికనేతమారం శ్రీనివాస్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: మిర్యాలగూడ: నవంబర్ :22



పద్మశాలీలను బీసీ ఏ గ్రూపులో చేర్చాలిసామాజిక నేత మారం శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్‌కి పద్మశాలీల సమస్యలను వివరించారు. పద్మశాలీలు తాము పుట్టుకతోనే బట్టలు నేస్తూ జీవనం సాగించేవారు గానీ, ప్రస్తుతం ఆ వృత్తి నిరవధికంగా తగ్గిపోవడంతో కష్టకాలంలో నెట్టుకొస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో పద్మశాలీల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయి.మహిళలు, పిల్లల విద్యా పోషణకు సరిగ్గా ఆసరా లభించకపోవడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో హక్కులు చేరకపోవడం కారణంగా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పద్మశాలీలను బీసీ ఏ గ్రూపులో చేర్చడం ద్వారా ఉద్యోగావకాశాలు, సంక్షేమ పథకాలు అందించే అవకాశముందని, అలాగే, ఇతర వృత్తులు చేసుకునేందుకు సబ్సిడీ రుణాలు అందించాలని కోరారు.మనం ఆవేదనను పరిగణనలోకి తీసుకుని న్యాయం చేయాలని మారం శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైన టైంస్కూల్విద్యార్థులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: షేక్ షాకీర్: హాలియా:నవంబర్: 22




ఈ నెల 23,24,25,తేదీలలో మహబూబాబాద్ జిల్లాలో జరగబోయే యస్ జి ఎఫ్ యు యు-17 నెట్ బాల్ ఉమ్మడి నల్లగొండ జిల్లా జెట్టుకు టైం స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న ఐశ్వర్య విద్యార్థిని దత్తు అనే విద్యార్థి ఎంపిక కావటం జరిగింది.రాష్ట్ర స్థాయిలో జరగబోయే పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచాలి అని ఈ ఎంపిక పట్ల పాఠశాల డైరెక్టర్స్ మంద నరేందర్ రెడ్డి, కత్తి కోటిరెడ్డి, పి.ఈ.టీ లు విద్యార్థులను అభినందించడం జరిగింది

## మల్లికార్జున స్వామి ని దర్శించుకున్న నాగార్జున సాగర్ మాజీ ఎమ్మెల్యే

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నాగార్జున సాగర్ నియోజక వర్గం :నవంబర్:22



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నాగార్జున సాగర్ బి ఆర్ యస్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ యాదవ్ మాచర్ల నియోజకవర్గం.. సత్రశాల, శ్రీ గంగా సమేత మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు

## మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ని సన్మానించిన శివంపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 22 :

మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునురి శ్రీనివాస్ రెడ్డి ని సన్మానించిన శివంపేట మండలం కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈసారపు శ్రీనివాస్ గౌడ్, కాముని నాగేష్ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈసారపు శివశంకర్ గౌడ్, కంచన్పల్లి నవీన్ కుమార్ గౌడ్, కొత్తపల్లి పవన్ కుమార్ గౌడ్, కురిచేటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ డీఈఓ రాసలీలలు మొదటి భార్య ఆందోళన

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నల్లగొండ: నవంబర్:22



తనకు విడాకులు ఇవ్వకుండానే తనభర్త డిఇఓ బిక్షపతి రెండోవివాహంచేసుకున్నాడని ఆరోపిస్తూమొదటిభార్య మాధవి గురువారంనల్లగొండపట్టణంలోని రాఘవేంద్రకాలనీలోఉన్న డి ఈ ఓ బిక్షపతి ఇంటి ఎదుటఆందోళన చేపట్టిందిమొదటి భార్య బిక్షపతి ఇంటిముందుఆందోళన చేయడం ఈవిషయంసోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్‌కావడం రాష్ట్ర వ్యాప్తంగాసంచలనంసృష్టించింది. ఆందోళనచేపట్టినమొదటి భార్య మాధవి మాట్లాడుతూ14 సంవత్సరాల క్రితం బిక్షపతితోతనకు వివాహం జరిగిందని చెప్పారు.నెల రోజుల పాటు తనతోకాపురంచేసిన బిక్షపతి తనపైతప్పుడుఆరోపణలు చేసి దూరంగాఉంటున్నాడని చెప్పారు.తనకుజరిగిన అన్యాయం పైకోర్టునుఆశ్రయించడంతో ఇప్పటివరకు కేసుకోర్టులోనే నడుస్తుందనిచెప్పారు. కేసు కోర్టులో నడుస్తున్న సమయంలోనేబిక్షపతి రెండో వివాహంచేసుకొనిముగ్గురు పిల్లలకు జన్మనిచ్చాడని ఆరోపించారు. తనకుతీరనిఅన్యాయం చేసిన బిక్షపతిపైచర్యలుతీసుకోవాలని కోరుతూ మొదటి భార్యమాధవి గురువారం నల్లగొండ టూ టౌన్‌పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సైనాగరాజు చెప్పారు. మాధవి ఇచ్చినఫిర్యాదు మేరకు విచారణజరుపుతామని ఆయన చెప్పారు.

## గర్భిణీలు, పిల్లలు ఆరోగ్యం కోసం పోషకాహారాన్ని తీసుకోవాలి.



ఐసిడిఎస్ నర్సాపూర్ ప్రాజెక్ట్ సీడీపీఓ హేమా భార్గవి.మెదక్ జిల్లా. శివంపేట మండలం తాళ్లగడ్డ తండా అంగన్వాడి కేంద్రంలో సామూహిక శ్రీమంతాలు, అన్నప్రాసన

గర్భిణీలు, పిల్లలు ఆరోగ్యం కోసం అదనపు పోషకాహారాన్ని తీసుకోవాలని ఐసీడీఎస్ నర్సాపూర్ ప్రాజెక్టు సీడీపీఓ హేమ భార్గవి మేడం తెలిపారు. శుక్రవారం శివంపేట మండలంలోని తాళ్లగడ్డ తండా అంగన్వాడీ కేంద్రంలో సామూహిక శ్రీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించగా సీడీపీఓ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీడీపీఓ మడం మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో ప్రతి నెల రెండు చొప్పున సామాజిక వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలు ఆరోగ్యం కోసం అంగన్వాడి కేంద్రాల్లో ఇచ్చే పోషకాహారం పాలు, కోడిగుడ్లు, బాలామృతం సద్వినియోగం చేసుకోవాలన్నారు. పౌష్టికాహారంతోనే తల్లి, బిడ్డ ఆరోగ్యంగా క్షేమంగా ఉంటారని తెలిపారు. మహిళల్లో రక్త హీనత నివారణ కోసం పాలు, ఆకుకూరలు, కోడిగుడ్లు తినాలన్నారు. ఆరు నెలలు దాటిన పిల్లలకు తల్లిపాలతో పాటు అదనంగా బాలామృతం తినిపించాలని తెలిపారు. ప్రభుత్వ అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారాన్ని పంపిణీ చేస్తుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సూపర్వైజర్ సంతోష, అంగన్వాడి టీచర్,లబ్ధిదారులు,తాండవాసులు పాల్గొన్నారు.

## టీఎస్ సిపియస్ ఈయు రాష్ట ఉపాధ్యక్షునిగా కిరణ్ కుమార్ ఎన్నిక..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..




తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యునియన్ రాష్ట్ర అధ్యక్షుని గా కె కిరణ్ కుమార్ ఎన్నికయ్యారు.%యూజూరాజుఖ% కేంద్ర కార్యాలయం లో నిన్న జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారుఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర శాఖ కార్యాచరణ మేరకు సి పి యస్ విధానం ని రద్దు చేసి పాతపెన్షన్ విధానం ను పునరుద్ధరించేవరకు పోరాటం దశల వారిగా చేస్తామని తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ కి, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ కి, కోశాధికారి నరేష్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపాడు. కిరణ్ కుమార్ నియామకం పట్ల గుర్రంపోడు మండల పిఆర్టియు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు గౌస్ మొహినుద్దీన్ ,మధు హర్షం వ్యక్తం చేశారు.

## రోడ్డు నిర్మాణంలో నిర్లక్ష్యంనిలదీసిన ఆనంద్ కృష్ణా రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 22



బొల్లారం ప్రధాన రహదారి హనుమాన్ టెంపుల్ దగ్గర రోడ్డు తవ్వి సుమారు 20 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ పనులు ప్రారంభించలేదు ఇప్పటికీ బొల్లారం కమీషనర్ తన దృష్టిలో లేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది ఆ రోడ్డు బొల్లారం ప్రధాన రహదారి అలాంటి రోడ్డు తవ్వి వదిలేసారు ఈదారి మీదుగా కొన్ని వేల మంది ప్రయాణాలు సాగిస్తారు అని తెలిసి కూడా రోడ్డు నిర్మాణం గురించి బొల్లారం మున్సిపల్ కమిషనర్ మంగతాయారు ఫోన్ లో సంప్రదించగా ఆమె ఆ రోడ్డు నిర్మాణం గురించి కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆనంద్ కృష్ణారెడ్డి ఆరోపించారు మున్సిపల్ పరిధిలో జరుగుతున్న పనులు గురించి కమీషనర్ కు సరైన అవగాహన లేకపోవడం నిజంగా దురదృష్టకరం అధికారులు మొద్దు నిద్ర పోతున్నారు అని అనడానికి సాక్ష్యం గా ఈ రోడ్డు నిర్మాణం సజీవ సాక్ష్యం ఇప్పటికైనా కమీషనర్ సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తక్షణమే రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేయాలని లేని పక్షంలో అధికారుల నిర్లక్ష్య తీరుపై ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బొల్లారం బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి హెచ్చరించారు

## జిన్నారంలో 100 ఫీట్ల అక్రమ రోడ్డు నిర్మాణం పైన మెదక్ ఎంపీ రఘునధన్ రావు కలిసిన జిన్నారం గ్రామ ప్రజలు

ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 22



సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం జిన్నారం గ్రామం పరిధిలో ప్రభుత్వ భూమి 1002 సర్వే నెంబర్లు వేస్తున్నటు వంటి అక్రమ రోడ్డు నిర్మాణ పనులు రెవెన్యూ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు లిసి అక్రమ రోడ్డు నిర్మాణ పనులపై వెంటనే స్పందిస్తూ స్థానిక జిన్నారం ఎమ్మార్వో కు చరవాణి ద్వారా సమస్య తమ దృష్టికి వచ్చిన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటూ నిలదీశారు అలాగే సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు తన వ్యక్తిగత లేక పైన తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ను అలాగే ఇట్టి విషయమై జిన్నారం పోలీసులు అత్యుత్సాహం ప్రవర్తిస్తున్నానని ప్రజలు ఎంపీ దృష్టికి తీసుకువెళ్లగా జిన్నారం ఎస్సై నాగలక్ష్మి కి చరవాణి ద్వారా సివిల్ మ్యాటర్లో మీరెందుకు ఇన్వాల్వ్ అవుతున్నారు అంటూ నిలదీశారు

## నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్ నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 22



నిరుపేదలకు వైద్య సహాయం కోసం ప్రభుత్వం అందిస్తున్న సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే సునితారెడ్డి అన్నారు గురువారం ఆమె శివంపేటమండలం గోమారం తన నివాసంలో నవాబ్ పేట గ్రామానికి చెందిన సీ దివ్య భారతికి మంజూరైన 60,000 అరవైవేల రూపాయల చెక్కును అదే గ్రామానికి చెందిన సీ హెచ్ నరేష్ కి మంజూరైన 28,500 ఇరవై ఎనిమిది వేల ఐదు వందల రూపాయల చెక్కును తాజా మాజీ సర్పంచ్ ఏనుగు అశోక్ రెడ్డికి అందజేశారు కార్యక్రమంలో బల్దియా ఉపాధ్యక్షులు నయీం ఉద్దీన్ సత్యం గౌడ్ షేక్ హుస్సేన్ గూడూరు యాధా గౌడ్ మర్రి మహేందర్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు

E-Paper.prajagonthukadigital.net
ప్రజా గొంతుక
శనివారం23 నవంబర్2024

## కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించిన ఎంఈఓ బుచ్చ నాయక్.



శివంపేట ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 22:

మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను మండల ఎంఈఓ బుచ్చా నాయక్ తనిఖీ చేయడం జరిగింది. అందులో బాగంగా వంట గది, స్టోర్ రూమ్ , రైస్ , వెజిటేబుల్స్ పరిశీలించి మధ్యాహ్నం భోజనం పిల్లలతో పాటు కూర్చొని తిన్నారు.భోజనం పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు. ఎస్ఎస్సి విద్యార్థులతో మాట్లాడి సైన్స్ క్లాస్ తీసుకోవడం జరిగింది.ఇందులో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

## ఐకేపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం



ప్రజా గొంతుక న్యూస్/వీపనగండ్ల/నవంబర్ 22:-

వీపనగండ్ల మండలం లోని రంగవరం గ్రామం లో ఐకేపీ ఆధ్వర్యంలో ఈరోజు సన్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఏపీఎం బిచ్చన్న, ప్రారంబించడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులు సన్న వడ్లను ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల ప్రకారం ఈ కేంద్రానికి తీసుకు వచ్చినచో ప్రభుత్వం క్వింటల్ కు 500 రూపాయలు అదనపు బోనస్ ఇవ్వడం జరుగుతుందనీ తెలియజేశారు. అదేవిధంగా మండల వ్యవసాయ అధికారి నరేష్, మాట్లాడుతూ రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు బిచ్చన్న సాగర్, సీసీ వీరయ్య, గ్రామ మహిళా సంగం సభ్యులు,కాంగ్రెస్ నాయకులు వినేందర్ రెడ్డి, మీనిగ స్వామి, నర్సింహా రెడ్డి, మీనిగ శేఖర్, హర్షవర్ధన్ రెడ్డి, బుక్ కీపర్ రమేష్ పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించు పాదయాత్రను విజయవంతం చేయండి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కాయితి జానకి రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నల్లగొండ: నవంబర్:22



ఈనెల 27, 28 తారీకులలో కరీంనగర్ నుండి వేములవాడ వరకు ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించు పాదయాత్రకు నల్లగొండ జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కాయితి జానకి రెడ్డి పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చినటువంటి హామీలను భాగంగా ఉద్యమకారులకు 250 గజాలుఇంటి స్థలంతో పాటు 25 వేల రూపాయల పెన్షన్ బస్సు పాసు ఇల్లు కట్టుకొనుటకు ఐదు లక్షల రూపాయలు హెల్త్ కార్డు అన్ని కూడా వెంటనే అమలుపరచాలని స్థానిక విలేకరుల సమావేశంలోతెలిపారు ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు హీరే కార్ రమేష్ జి కంచర్ల సుధీర్ కుమార్ గుజ్జుల కొండలు సిరికొండ మధు పందిళ్ళ సత్యనారాయణ పాక శివ నాగులు సభావర్ చంద్రమౌళి నాయక్ తదితరులు పాల్గొన్నారు

## సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా ముదిగొండ రాంబాబు

ప్రజా గొంతుక నవంబర్ 22 అశ్వారావుపేట నియోజకవర్గం ప్రతినిధి




ములకలపల్లి మండల పరిధిలోని మాదారం గ్రామంలో గురువారం నాడు సిపిఎం పార్టీ 9 వ మండల మహా సభ జరిగింది.ఈ మహాసభలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గా తిరిగి ముదిగొండ రాంబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ మండల మహాసభ లో నూతన కార్యదర్శి వర్గం లో గౌరి నాగేశ్వరరావు,పోడియం వెంకటేశ్వర్లు,మాలోత్ రావుజా,వూకంటి రవికుమార్,నిమ్మల మధు,పాయం అమల ఎన్నికయ్యారు.నూతన మండల కమిటీ 22 మందితో ఎన్నుకోవడం జరిగింది.ఈసందర్భంగా ముదిగొండ రాంబాబు మాట్లాడుతూ.మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.మండలంలో పోడు భూములకు హక్కుపత్రాలు మిగిలిన ఉన్న పోడు సాగుదారులకు ప్రభుత్వం హక్కులు కల్పించే వరకు ఉద్యమాలు నిర్వహిస్తామని తెలియజేశారు.ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రజలను సమీకరించి ఉద్యమాలకు సిద్ధం అవుతామని హెచ్చరించారు.సంఘటిత,అసంఘటిత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై హక్కులు చట్టాల రక్షణకై మిల్టెంట్ పోరాటాలు ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు.

## బిజెపి సభ్యత్వ నమోదు స్పెషల్ డ్రైవ్.



ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

సుల్తానాబాద్ మున్సిపాలిటీలో బిజెపి సభ్యత్వ నమోదు స్పెషల్ డ్రైవ్ మార్కెట్ ఏరియాలో బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు అధ్యక్షతన కార్యక్రమము నిర్వహించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాలతో పెద్దపల్లి అసెంబ్లీ ఇన్చార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్ , అసెంబ్లీ సభ్యత్వ ప్రముక్ పోల్సాని సంపత్ రావు పిలుపు మేరకు బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో అధిక సంఖ్యలో స్వచ్ఛందంగా బిజెపి సభ్యత్వం నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళ నాయకులు ఎస్ ఎల్ సి వనజా, మటూరి లత, భాగ్యలక్ష్మి, బిజెపి నాయకులు ఎనగందుల సతీష్, చిట్టవేని సదయ్య, బూసారపు సంపత్, బుర్ర సతీష్ గౌడ్, కొల్లూరి సంతోష్, మెండ శంకరయ్య , దేశెట్టి సాయి, సలిగంటి కొమురయ్య, శేకర్ మాస్టర్, పోచంపల్లి ఈశ్వర్ తో పాటు ముఖ్య అతిథులుగా బిజెపి సీనియర్ నాయకులు తంగేడ రాజేశ్వర రావు, ఎలిగెడు మండల అధ్యక్షులు కొదాటి రమణ రావు, పట్టణ ఇంచార్జ్ ఎర్రోళ్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే గేటు తాత్కాలికంగా మూసివేత

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్




ఉప్పల్ నుండి హసన్ పర్తి రైల్వే స్టేషన్ల మధ్య లెవెల్ క్రాసింగ్ గేట్ నెం: 09 ఇ లో అత్యవసర మరమ్మతుల కారణంగా కమలాపూర్ నుండి బావుపేట్ గ్రామాలను కలిపే రోడ్డులోని గేటు తేదీ 23-11-2024 నుండి 26 -11-2024 వరకు మూసి వేయబడుతుందని సెక్షన్ సీనియర్ ఇంజనీర్ నార్త్, కాజీపేట ఒక ప్రకటనలో తెలిపారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



ఎస్సై ప్రమోద్ కుమార్
ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట నవంబర్ 22

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులు మత్తు పదార్థాలకి దూరంగా ఉండాలని శాయంపేట ఎస్సై ప్రమోద్ కుమార్ విద్యార్థులకి సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాయంపేట ఎస్సై ప్రమోద్ కుమార్, వీరితోపాటు మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ బిక్షపతి పాల్గొని ప్రహరీ క్లబ్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ కి అలవాటు పడకుండా దూరంగా ఉండాలని, చదువే ఒక లక్ష్యంగా ఎంచుకొని, మీ భవిష్యత్తుకి బాటలు వేసుకోవాలన్నారు.తల్లిదండ్రులు మీ మీద నమ్మకంతో పెట్టుకున్న ఆశయాలను నిలబెట్టాలని విద్యార్థులకి సూచించారు. తల్లితండ్రులు ఎంతో కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారనే విషయం విద్యార్థులు గమనించాలని కోరారు. డ్రగ్స్ నిర్మూలనకే మండలంలోని అన్ని గ్రామాల ప్రయివేట్, ప్రభుత్వ పాఠశాలలో ప్రహరీ క్లబ్ ఏర్పాటు చేస్తున్నామని మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ బిక్షపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిత, కీరణ్మయి, విజయ,రఘు, విజయ్ కుమార్, కమలాకర్, పోలీసులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే యాదగిరిరెడ్డి వర్ధంతి

వలిగొండ నవంబర్ 21 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండల కేంద్రంలో శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధుడు మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ గుర్రం యాదగిరి రెడ్డి ఐదవ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానల దామోదర్ రెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఐ వలిగొండ మండల కార్యదర్శి ఫోలేపాక యాదయ్య వలిగొండపట్టణ కార్యదర్శి సుద్దాల సాయికుమార్ మత్స లక్ష్మీనారాయణ బొడిగె. సుదర్శన్ వెంకటేశం నరసింహ గోరయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం.

ప్రజా గొంతుక న్యూస్ /రామగుండం



రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటరమణ ఉత్తర్వుల ప్రకారం ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల బాయ్స్ గోదావరిఖని లో విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ కృష్ణమూర్తి మాట్లాడుతూ, ఈ ఆధునిక టెక్నాలజీ కాలంలో సెల్ ఫోన్ వినియోగం పెరిగిపోయిందని అన్నారు. ప్రతినిమిషం సెల్ ఫోన్ లేనిది ఏ పని చేయలేకపోతున్నామని, ప్రతిదీ కూడా సెల్ ఫోన్ తోనే లింక్ ఉండడంతో మన సెల్ ఫోన్ నెంబర్ కూడా మన బ్యాంక్ అకౌంట్, పాన్ కార్డ్, ఆధార్ కార్డు, పెన్షన్, పౌరసరఫరాల వినియోగానికి సంబంధించి అన్ని విధాలుగా మన సెల్ ఫోన్ నెంబర్ అవసరం ఉంటుందని అన్నారు. దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి అదేవిదంగా కొత్తగా పెళ్లి కార్డ్స్ ఏపీకే ఫైల్స్, డిజిటల్ అరెస్ట్ అని సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు. సైబర్ నేరాల పట్ల, ర్యాగింగ్, సైబర్ క్రైమ్, మత్తు పదార్థాలు డ్రగ్స్ వంటి తదితర అంశాల పై యువత, విద్యార్థులకు పూర్తిగా అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో మహిళలు పిల్లలను టార్గెట్ చేసుకొని సైబర్ నేరాలు పెరుగుతున్నాయని అన్నారు. యువత ఇంటర్నెట్ పరిమితికి మించి వాడకూడదని, సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులను కాజేస్తున్నారని అన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు మీకు ఫోన్ చేసి మీ ఏటీఎం, పిన్ నెంబర్ , సీవీవీ, బ్యాంకు ఖాతా తదితర వివరాలు కోరితే ఇవ్వరాదన్నారు. ఎవరైనా మీకు లాటరీ తగిలింది, కొంత డబ్బును సూచించిన బ్యాంకు ఖాతాలో జమచేయాలని ఫోన్ కాల్ వచ్చినా, ఏ విధంగా అయినా మీరు మీ బ్యాంకు ఖాతా నుండి డబ్బును కోల్పోతే వెంటనే సమీప పోలీస్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎలాంటి ఆపద సమయంలో సైబర్ నేరాల పట్ల %ప్ట్రజూం://ఌఌఌ.ఎఎవతీఎతీఱఎవ.స్త్రశీజ.ఱఅ% కి గాని టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి లేదా 100 లకు ఫోన్ చేసి పోలీసుల సేవలు పొందాలని సీఐ తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

## అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధిబీ నల్లగొండ: నవంబర్:22



నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామం లో మాజీ ఉప సర్పంచ్ ఎర్పుల యాదమ్మ నరసింహ (కన్నె స్వామి) స్వగృహం లో అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పాల్గొన్నరు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకటేశం, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నీలకంఠం లింగస్వామి, నాయకులు సాగర్ల నాగరాజు, గంట్ల రవిందర్, తెల్పురి సైదులు , ఎర్పుల నరేష్, సురేష్, మరియు పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## వేతనాల కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు

ఎలక్ట్రిషియన్ దుర్గం లింగేశ్వర్
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల, జిల్లా22 నవంబర్,2024.




శుక్రవారం ఎలక్ట్రిషియన్ 15 నెలలు గా విధులు నిర్వహిస్తున్న వేతనాలు రావడం లేదని మంచిర్యాల జిల్లా జన్నారం మండలం లోని ధర్మారం గ్రామానికి చెందిన దుర్గం, లింగేశ్వర్ జిల్లా ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తన ఆవేదన.వ్యక్తంచేశారు.దండేపల్లి ఐటీడీఏ పరిధిలోని డివిజన్ ఇంజనీరింగ్ కార్యాలయం పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో విద్యుత్ సేవలు మరియు నాకు నిర్దేశించిన విధులను సక్రమంగా నిర్వహించినప్పటికి వేతనాల కోసం అధికారుల చుట్టూ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయవల్సిన పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. దీంతో రోజు రోజు కుటుంబ పోషణ భారం పెరుగుతున్నదని ,ఈ విషయం పై మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పిర్యాదుల విభాగంలో పిర్యాదు చేయడం కూడా జరిగినదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నత అధికారులు చొరవ తీసుకుని సంబంధిత అధికారులపై చర్య తీసుకొని నాకు న్యాయం చేయాలని కోరారు.

# తెలంగాణ ఉద్యమకారుల విజయ సంకల్ప మహా పాదయాత్ర

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్




శుక్రవారం రోజు జమ్మికుంట పట్టణంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నియోజకవర్గ అధ్యక్షులు ఊకంటి మల్లాచారి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి గారు మరియు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర యువత కో ఆర్డినేటర్ అన్నం ప్రవీణ్ గారు హాజరై మాట్లాడుతూబీ వేములవాడ మహాశివునికి తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేరాలని మొక్కులు సందర్భంగా ఈ నెల 27 వ తేదిన జరగబోయే విజయ సంకల్ప మహా పాదయాత్రలో ప్రతి ఉద్యమకారుడు స్వచ్ఛందంగా పాల్గొనాలని తెలపడం జరిగింది.అదే విధంగా, గత ప్రభుత్వం ఉద్యమకారుల త్యాగాల మీద పునాదులు వేసుకొని ఉద్యమకారులను అణిచివేసిందని, ఉద్యమ గలాన్ని నొక్కి వేసిందని, మరి ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ఉద్యమకారులను హక్కును చేర్చుకొని 250 గజాల స్థలాన్ని ఇవ్వడం కోసం ముందుకు వచ్చిందని కొనియాడారు. నాడు ఉద్యమంలో విద్యార్థుల పాత్ర మరువలేనిదని సబ్బండ వర్గాల ప్రజలు ఏకతాటి మీదకి వచ్చి జై తెలంగాణ అనే నినాదంతో ఉద్యమాన్ని ఉవ్వెత్తున నడిపారని యావత్ తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే చాటి చెప్పిన ఘనత ప్రతి ఒక్క తెలంగాణ బిడ్డదని అన్నారు. కానీ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యమకారులపై అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం చిన్న చూపు చూసిందని, ఉద్యమకారులు జీవితాలను సైతం పణంగా పెట్టారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పునాదిరాళ్లుగా ఉన్నటువంటి ఉద్యమకారులకు న్యాయం చేయాలన్నారు. ఎంతో మంది తమ ప్రాణాలను, కుటుంబాలను వదిలి తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించారని గతాన్ని గుర్తు చేసారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎక్కటి సంజీవరెడ్డి, యువత రాష్ట్ర కో ఆర్డినేటర్ అన్నం ప్రవీణ్, ఊకంటి మల్లాచారి నియోజకవర్గ అధ్యక్షులు, పొట్టాల మల్లేష్, కందె మహేందర్, చింతల రాజిరెడ్డి, సంఘే గట్టయ్య, గురుకుంట్ల రాజీరు, గుడికందుల రాజయ్య, ఆరే రమేష్ రెడ్డి, గోశెట్టి సమ్మయ్య, నేరెళ్ల కుమార్, లెంకలపల్లి శరత్ కుమార్, మద్దూరి శంకరయ్య, రావుల రాజబాబు, అంజన్న, పోదేటి అనిల్ ,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడ పిల్లలకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం ఒక వరం లాంటిది.

శంకరంపేట ఆర్ మండలంలో 01 కోటి 68 లక్షలు రూపాయలు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పంపిణీ శంకరంపేట మండలం ఎంపీడీవో కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్, కళ్యాణ్ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన శాసనసభ్యులు మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు.ప్రజగొంతుక(మెదక్ ప్రతినిధి)





కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడబిడ్డలకు వరం లాంటిదని స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు,శుక్రవారం శంకరంపేట ఆర్ మండలంలో కళ్యాణ లక్ష్మి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన అనంతరం శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ద్వారా శంకరంపేట ఆర్ మండలంలో కోటి 60 లక్షల రూపాయలతో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకానికి సంబంధించి చెక్కులు పంపిణీ చేశామని, అలాగే సీఎంఆర్ఎఫ్ 6 లక్షల రూపాయలు పంపిణీ చేసినట్లు వివరించారు. మాటల్లో కాకుండా చేతల్లో అభివృద్ధి చేసే ప్రభుత్వం అని చెప్పారు . జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగంగా జరుగుతుందని 470 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నాణ్యతా ప్రమాణాలతో కొనుగోలు చేసి రైతులకు ఎవరికీ ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టామన్నారు. సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు,మెదక్ జిల్లాలో ఈరోజు జరిగిన ప్రమాదం దురదృష్టకరమని ప్రమాదంలో మరణించిన వారికి సానుభూతి తెలియజేస్తూ మరణించిన వారికి పోస్టుమార్టం తొందరగా నిర్వహించి బాడీ త్వరగా అప్ప చెప్పే విధంగా పటిష్ట చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ప్రమాదంలో గాయపడిన వారిని చికిత్సలు అందించి త్వరగా కోలుకునే విధంగా ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని తెలిపారు,ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మన్నన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, శంకరంపేట రాజిరెడ్డి గంగా నరేందర్ రమేష్ గౌడ్ జీవన్ బిక్షపతి రాజశేఖర్ శ్రీనివాస్ పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వివిధ ప్రజాప్రతినిధులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శివలింగ ధ్వంసంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ సూచన

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో







షాద్‌నగర్ పట్టణంలోని జానంపేట వివేకానంద కాలనీలోని బసవన్న దేవాలయంలో శివలింగం ధ్వంసం చేయడం తీవ్ర ఆగ్రహాన్ని రేపింది. ఈ సంఘటనను మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ స్వయంగా పరిశీలించి, దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.చైర్మన్ వ్యాఖ్యలుహిందూ మనోభావాలు దెబ్బతినడంపై ఆవేదన: దేవాలయాలపై ఈ తరహా దాడులు హిందువుల మనోభావాలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని చెప్పారు.ప్రభుత్వ స్పందనపై విమర్శ: ఈ దాడుల విషయంలో ప్రభుత్వం మౌనం వహించడం విచారకరమని, హిందూ దేవాలయాలపై దాడులను అరికట్టడంలో విఫలమవుతోందని విమర్శించారు.కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం: “ఈ ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలి. హిందూ దేవాలయాలను రక్షించేందుకు ప్రత్యేక చర్యలు అమలు చేయాలి” అని నరేందర్ హితవు పలికారు.ప్రజల్లో ఆందోళన ఈ సంఘటనకు సంబంధించిన వీడియోలు మరియు ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవడంతో హిందూ సంఘాలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నాయి. సంఘటనపై సమగ్ర విచారణ జరిపి నిందితులను తక్షణమే పట్టుకోవాలని డిమాండ్ చేశారు.శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.మున్సిపల్ చైర్మన్ సూచనలుదేవాలయాల భద్రత కోసం ప్రత్యేక సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.హిందూ దేవాలయాలపై దాడులను నియంత్రించడానికి ప్రభుత్వ నిబంధనలను పునర్విమర్శించాలని కోరారు.ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. హిందూ సంఘాలు, ప్రజాప్రతినిధులు కలిసి దేవాలయాల రక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నాయి.

# లగచర్ల ఘటనలో అమాయక గిరిజన రైతులను బలి చేయకండి

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు దిశ అడ్వైజర్ కమిటీ మెంబర్ డాక్టర్ జానకి రామ్



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు,దిశ అడ్వైజర్ కమిటీ మెంబర్ డాక్టర్ జానకి రామ్ మాట్లాడుతూ లగచర్ల ఘటన పై రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ కు పూర్తి నివేదిక అందజేయాలని,పోలీస్ హింసకు గురైన బాధితులకు న్యాయం చేయాలని అన్నారు.లగచర్ల ఘటనలో అమాయక గిరిజన రైతులపై వేధింపులు ఆపాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పిలను కోరడం జరిగింది.గిరిజన రైతుల సాగు భూములను స్వాధీనం చేసుకుంటే వారు ఏం చేసి బతుకుతారనీ ప్రశ్నించారు. ఫార్మా కంపెనీలకు పడావు భూములలో ఏర్పాటు చేయవచ్చునని అన్నారు.పోలీసుల చిత్రహింసలకు గురైన బాధితులకు వైద్య శిబిరం ఏర్పాటు చెసి వైద్య సౌకర్యం కల్పించాలని తెలిపారు. అమాయక రైతులను వెధించవద్దని అక్రమంగా అరెస్టు చేసిన వారిని వెంబడే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఇకనైనా కలెక్టర్,ఎస్పీ తక్షణమే స్పందించి అమాయక గిరిజనులను విడుదల చేయాలని సూచించారు.లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టెలికం అడ్వైజరీ నెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్, మహిళా మోర్చ జిల్లా ఉపాధ్యక్షురాలు మాజీ సర్పంచ్ సౌమ్య వెంకటరామిరెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్,మండల పార్టీ అధ్యక్షులు జెమిని సూర్యకాంత్, చంద్రలింగం,సురేందర్ గౌడ్, భీమయ్య,మండల ప్రధాన కార్యదర్శి గుడాల వెంకటేష్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు మహేష్ నాయక్,ఒబీసీ మోర్చ మండల అధ్యక్షులు చలివేంద్రం మహేష్,మండల కార్యదర్శి కొండ ఆంజనేయులు, మండల ఉపాధ్యక్షులు పెరమళ్ళ వెంకటేష్,బాయికాడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 26న కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

జిల్లా రైతులకు సంయుక్త కిషన్ మోర్చా పిలుపురైతులందరికీ పూర్తిగా పంట రుణాలను మాఫీ చేయాలినాలుగు లేబర్ చట్టాలను రద్దు చేయాలి ప్రజా గొంతుక నవంబర్ 22 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి




ఈనెల 26న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే నిరసన,ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ నాయకులు కల్లూరి కిషోర్,ముదిగొండ రాంబాబు,నరాటి రమేష్ పిలుపునిచ్చారు.శుక్రవారం నాడు ములకలపల్లి మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో జిల్లా సంయుక్త కిసాన్ మోర్చా జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్లే దేశ ప్రజలు రైతులు కార్మికులు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారని అన్నారు.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.రైతులందరికీ పూర్తిగా పంట రుణాలను మాఫీ చేయాలని,కార్మికులందరికీ కనీస వేతనం 26వేల రూపాయలు,పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక కోడ్స్ ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని రక్షణ రైల్వే ఆరోగ్యం,విద్య, విద్యుత్ ప్రవేటికరించవద్దని గృహాలకు ఉచిత విద్యుత్ 300 యూనిట్స్ వరకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.గ్రామీణ ఉపాధి పథకాన్ని 200 రోజులకు పెంచాలని రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని,పెండింగ్ బకాయిలను వెంటనే ఇవ్వాలని,పట్టణ ప్రాంతాలకు గ్రామీణ ఉపాధి పథకాన్ని విస్తరింప చేయాలని అన్నారు.నిత్యవసరలపై అధిక ధరలు తగ్గించి ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్ట పరచాలని డిమాండ్ చేశారు.దేశంలో మతాల మధ్య విభజన ఆపి రాజ్యాంగంలో పొందుపరిచిన లౌకిక,సాంప్రదాయాలను కాపాడాలని డిమాండ్ చేశారు.మహిళలు,చిన్న పిల్లల,దళితుల, గిరిజనుల,మైనార్టీలపై జరుగుతున్న దాడులను హత్య,అత్యాచారాలను అరికట్టాలని డిమాండ్ చేశారు.రైతులకు వానాకాలం,యాసంగి పంటల ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఊకంటి రవికుమార్,నిమ్మల మధు,నకిరేకంటి నాగేశ్వరరావు,బైరు సాయిబాబు,వాకుండోతు వీరు,తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సంఘటితశక్తితో ప్రతిఘటిద్దాం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర రెండవ మహాసభను ఇల్లందు మండలం ముకుందాపురం గ్రామంలో నిర్వహించుకోవడం జరిగింది.మహాసభకు ముందుగా పెంకు పరిశ్రమ కార్మికులు గ్రామంలో ప్రదర్శన నిర్వహించడం జరిగింది. టి.టి.డబ్ల్యు.యూ జెండా ను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాణోత్ రాంసింగ్ ఎగురవేశారు.అనంతరం ప్రారంభమైన మహాసభలో అమరవీరులకు సంతాప సూచికగా ప్రధాన కార్యదర్శి ఎస్,కె మదార్ అమరవీరుల సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.అనంతరం జరిగిన సభలో భారతకార్మిక సంఘాల సమాఖ్య ఐ.ఎఫ్.టి.యూ జాతీయ అధ్యక్షుడు ఆరెల్లి కృష్ణ మాట్లాడుతూ దేశంలో మూడోసారి బ్రాహ్మణీయ హిందుత్వ భావజాలంతో అధికారంలోకి వచ్చిన మోడీ దేశంలోని ప్రభుత్వం ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటు, కార్పొరేట్ పరం చేసే విధానాలను వేగవంతం చేశాడు. కార్పొరేటర్లకు అనుకూల చట్టాలను తయారు చేస్తూ ఆదాని అంబానీలను అపర కుబేరులుగా తయారు చేస్తూ వారి సేవలో మునిగితేలుతున్నాడు.దేశంలో రోజురోజుకు అసంఘటిత రంగ కార్మికులు పెరిగిపోతున్నారు.విరి సంక్షేమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయి.శ్రమ దోపిడి గురవుతున్న కార్మికులు కనీస వేతనాలు కూడా నేటికీ నోచుకోవడం లేదు. ప్రైవేటు,కార్పొరేట్ కంపెనీలో కనీస కార్మిక హక్కులను పాటించే పరిస్థితి లేదు. సంఘటిత కార్మికులు ఏన్నో ఏళ్లుగా ఐక్యంగా పోరాడి సాధించుకున్న హక్కులను అనేక సవరణల పేరుతో ఇప్పటికే కాల రాశారు.వీటికి మద్దతు అయినట్టుగా నూతన కార్మిక చట్టాల పేరుతో మోడీ 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లు గా సవరిస్తూ ఈ దేశ కార్మికులకు తీరని అన్యాయాన్ని చేసాడు.

# అంబేద్కర్‌సేవాసమితిఔదర్యం

ఎస్సీ,ఎస్టీ విద్యార్థుల ఫీసుల చెల్లింపు
కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



అంబేద్కర్ సేవా సమితి వారు నిర్వహించు పే బ్యాక్ టు ది సొసైటీ కార్యక్రమంలో భాగంగా జగద్గిరిగుట్ట జిల్లా పరిషత్ హైస్కూల్ నందు చదువుచున్న పదవ తరగతి ఎస్సీ ,ఎస్టీ కి చెందిన 30 మంది విద్యార్థిని విద్యార్థులకు పబ్లిక్ ఎగ్జామినేషన్ ఫీజు 6000 వేల రూపాయలు అంబేద్కర్ సేవా సమితి వారు ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగద్గిరిగుట్ట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ శ్రీ రుద్ర అశోక్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో రుద్ర అశోక్ తో పాటు ప్రధానోపాధ్యాయులు, టీచర్స్ బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి చాలా మంచి విషయాలు విద్యార్థులకు తెలియజేశారు. జగద్గిరిగుట్ట ప్రాంతంలో గత ఎనిమిది సంవత్సరముల నుండి అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పే బ్యాక్ టు ది సొసైటీ కార్యక్రమాలు చేస్తున్న అంబేద్కర్ సేవా సమితి సంస్థను కమిటీ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సమితి నుండి వీరయ్య, గోడి పరశురాముడు, నవీన్ కుమార్, మల్లేష్, కుమార్, ప్రధాన ఉపాధ్యాయులు శుభాష్ చంద్రబోస్ రెడ్డి, రత్నం తదితరులు ఉన్నారు.

# కొత్త ఓటర్ నమోదు కొరకు స్పెషల్ క్యాంపైన్ డే

ఇల్లంతకుంట తాసిల్దార్ రాణి ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మండల కేంద్రంలో నూతన ఓటర్లకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఇల్లందకుంట తాసిల్దార్ రాణి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు మీ గ్రామంలో తేదీ 23 నవంబర్ 2024, 24 నవంబర్ 2024 రెండు రోజులు ప్రత్యేకంగా ఓటరు నమోదు కోసం ఎఫ్ 6, 7, 8, సంబంధించిన అర్జీలను స్వీకరించడానికి, గ్రామాల్లో బూత్ లెవెల్ ఆఫీసర్స్ పోలింగ్ లో అందుబాటులో ఉంటారని ఈ యొక్క అవకాశాన్ని నూతనంగా ఓటు హక్కు పొందే యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ తెలిపారు.

# నేడు కోళ్ల పడకల్ గ్రామంలో విద్యుత్ సరఫరా బంద్

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 22 చిక్కిరి శ్రీకాంత్



మహేశ్వరం మండలం కోళ్ల పడకల్ గ్రామంలో నేడు అనగా 23-11-24 శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఐదు గంటల వరకు 11 కెవి కోళ్ల పడకల్ ఫీడర్లో చెట్ల కొమ్మలు తొలగించబడును కావున కోళ్ల పడకల్ గ్రామంలో విద్యుత్ అంతరాయం ఉంటుంది అని ఏ ఈ చక్రపాణి తెలియజేశారు

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుపడిన ఒకరికి రెండు రోజులు ట్రాఫిక్ డ్యూటీలు శిక్ష.

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి



మద్యం సేవించి వాహనాలు నడిపిన మందుబాబులకు పెద్దపల్లి న్యాయమూర్తి మంజుల తీర్పు నిచ్చారు. శుక్రవారం వాహనాల తనిఖీల్లో మద్యం సేవించి పట్టుబడ్డ మొత్తం 17 మందిని పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులు స్థానిక కోర్టులో హాజరు పరిచారు. వారిని విచారించిన న్యాయమూర్తి ఎన్.మంజుల 17 మందికి 20,400 వేల రూపాయల జరిమానా విధించారు. అయితే అత్యధికంగా మద్యం సేవించి వాహనం నడిపిన సుల్తానాబాద్ మండలం మంచిరామి గ్రామానికి చెందిన అవుల రమేష్ రూ.1000 రూపాయల జరిమానా తో పాటు సామాజిక సేవలో భాగంగా రెండు రోజులపాటు ట్రాఫిక్ విధులు నిర్వహించాలని తీర్పునిచ్చారు. శని, ఆదివారాల్లో రమేష్ ట్రాఫిక్ విధుల్లో ఉపయోగించుకోవాలని ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు.

# కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల





జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కల్లూరు లోని కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాల యందు ఆకస్మిక తనిఖీ చేశారు. స్కూలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి సూచించారు. మరియు విద్యార్థినిలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, కాలేజ్ ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సన్న వడ్లు క్వింటల్ కి 500/- బోనస్ రైతుల ఖాతాలో జమా

హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఐలాపూర్ గ్రామ రైతులుప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల



అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా సన్న వడ్లకి క్వింటల్ కి 500/- రూపాయల బోనస్ రైతుల ఖాతా లోకి జమ చేసిన చేసిన సందర్భంగా శుక్రవారం రోజున కోరుట్ల మండలం లోని అయిలాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రి వర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావుకి మరియు టీపీసీసీ నాయకులు జువ్వాడి కృష్ణా రావుకి చిత్రపటానికి రైతులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ బోనస్ ఇచ్చిందని, ఈ పథకం తో ఎకరా సన్న వడ్లకి రైతులకి 15000/- వరకు లబ్ధి చేకూరుతుందని హర్షం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు నక్క సుధీర్, పాక్స్ చైర్మన్ చింతకుంట సాయిరెడ్డి,పాక్స్ డైరెక్టర్ గడ్డం హన్మక్క,మాజీ కేడీసీసీ డైరెక్టర్ నగునూరి గంగాధర్, కాంగ్రెస్ నాయకులు ముక్కెర రాజేష్, గోపిడి నారాయణ, కుర్మ తిరుపతి, తొట్ల మహేష్,సందరగిరి మధు,బింగిసరం శివ రైతులు పన్నాల లింగారెడ్డి, ఇప్ప స్వామి,కాలగిరి గంగ రెడ్డి, పెద్దిరెడ్డి రాజారెడ్డి, నడిపన్న తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు మన బడి పనులు పరిశీలించిన నాబార్డ్ మేనేజర్



ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

కోరుట్ల కస్తూరిభాగాంధీ ఉన్నత పాఠశాల కల్లూరు లో మన ఊరు మన బడి పనులను శుక్రవారం నాబార్డ్ డిస్ట్రిక్ట్ డెవలప్ మెంట్ మేనేజర్ దిలీప్ చంద్ర, జిల్లా సెక్టోరల్ అధికారి సత్యనారాయణలు పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని డిజిటల్ తరగతి గదులు, త్రాగు నీరు వసతి, మొదలగు వాటిని పరిశీలించారు. 5 డిజిటల్ తరగతి గదులలో ఏర్పాటుచేసిన ఇంటరాక్టు ఫ్లాట్ పానెల్ బోర్డులను పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ దృశ్య, శ్రవణ బోధన ద్వారా విద్యార్థులు పాఠాలను సులభంగా అవగాహన చేసుకోగలుగుతారని అన్నారు. పాఠశాలలో మెరుగుపరచాల్సిన మౌలిక వసతుల గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమం లో స్పెషల్ ఆఫీసర్ కె. సుమలత, సి.ఆర్.పి పి. గంగాధర్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాజలింగంపేట బస్సు సర్వీసులు పున ప్రారంభం హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

జగిత్యాల జిల్లా కోరుట్ల ఆర్టీసీ డిపో నుండి రాజలింగంపేట బస్సు సర్వీసులు పున ప్రారంభించారు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ కొబ్బరి ఆకులతో బస్సును ముస్తాబ్ చేసి కొబ్బరికాయలు కొట్టి బస్సును ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాలు మెరకు ఆర్టీసీ అధికారులు మళ్లీ ప్రారంభించినందుకు సంతోషంగా ఉంది దాదాపుగా మూడు సంవత్సరాల నుండి బస్సు సౌకర్యాన్ని నిలిపివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రైవేట్ వాహనాలల్లో లేదా కాలినడకన వెళ్తూ తీవ్ర ఇబ్బందులు పడేవారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే ఆది శ్రీనివాస దృష్టికి తీసుకెళ్లడంతో ఆర్టీసీ అధికారులతో మాట్లాడినప్పటికీ సరిపోయే బస్సులు లేక కొంత అంతరాయం ఏర్పడింది ఇప్పటికైనా బస్సు సౌకర్యం వచ్చినందుకు చాలా సంతోషం దీనిని ఇలాగే కొనసాగించాలని ఆర్టీసీ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు దీనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ముఖ్యంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ఆర్టీసీ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని గ్రామస్తులు అన్నారు. ఈ కార్యక్రమంలో నీరటి మల్లేశం, గుగ్గిళ్ళ గంగారాం,బండపల్లి సంజీవ్,తోకల గంగనరసయ్య,దేశవేని లక్ష్మీ రాజం,శివనూరి నారాయణ,కోండ రాజయ్య (సీపీఐ నాయకులు),సుంకపాక రాజు,సుంకపాక మధు, నేర్రల్ల సత్తయ్య, నెరల్ల గంగాధర్ ,జడ నడ్పి గంగారాం, బొమ్మెన శంకర్,పాశేపు మురళి, దాసరి గణేష్, మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది..



# మెదక్ పట్టణంలో సమగ్ర సర్వే డేటా ఎంట్రీ పరిశీలించిన ఆర్డీవో రమాదేవి

ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిధి)





శుక్రవారం మెదక్ పట్టణంలో సిద్ధార్థ హై స్కూల్, ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జరుగుతున్న డేటా ఎంట్రీ ప్రక్రియను ఆర్డీవో రమాదేవి పరిశీలించారు ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ డేటా ఎంట్రీ ఆపరేటర్లు తప్పుడు లేకుండా ఆన్లైన్ ఎంట్రీ నిర్వహించాలని సూచించారు. సమగ్ర కుటుంబ సర్వేలో ప్రజల వివరాలు గోప్యంగా ఉంచాలని అన్నారు. డేటా ఎంట్రీ నమోదులు తప్పులు జరుగుతే సహించేది లేదని అన్నారు, ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న రాచపల్లి, నాగంపేట ప్రధాన రహదారి కల్వర్టు

శిథిల వ్యవస్థకు చేరిన కల్వర్టు ఏదైనా ప్రమాదం జరిగితే గాని పట్టించుకుంటారా? ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



ఇల్లందకుంట మండల పరిధిలోని రాచపల్లి నుండి నాగంపేట మధ్యన ఉండే ప్రధాన రహదారి కల్వర్టు శిథిలావస్థకు చేరింది. దీంతో ఎప్పుడు కులుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఏదైనా ప్రమాదం జరుగుతేనే పట్టించుకుంటారా అని ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఈ కల్వర్ట్ మీదుగా ప్రధానంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కు వెళ్లే భారీ వాహనాలు రాకపోకలు ఎక్కువగా సాగిస్తుంటారు. గత సంవత్సరం వర్షాల వరదల తాకిడికి ఈ కల్వర్టు పూర్తిగా కుంగి ధ్వసంమైంది. ఈ మార్గం ప్రధానంగా నాగంపేట, రాచపల్లి మీదుగా వంతడుపుల, వావిలాల, బుజునూర్, సీతంపేట ను కలుపుతుంది. స్కూల్ బస్సులు కూడా ఈ మార్గం గుండానే వెళుతూ ఉంటాయి. ఇంత రద్దీగా ఉండే కల్వర్టును ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోవడం పోవడం ఏమిటని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు ఈ కల్వర్టును తొలగించి కొత్తగా కల్వర్టును నిర్మించి అందుబాటులోకి తేవాలని స్థానిక గ్రామాల ప్రజలు ప్రయాణికులు, రైతాంగం కోరుతున్నారు.

# యువతి యువకులు కొత్త ఓటరు నమోదు మరియు సవరణ...తహసీల్దార్ బి. యాకన్న

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :




ఓదెల మండల కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో తహసీల్దార్ బి. యాకన్న మాట్లాడుతూ, స్పెషల్ కాంపెయిన్ డే సందర్భంగా 01.01.2025 నాటికీ 18 సం. రాలు నిండిన యువతి యువకులు కొత్త ఓటరు నమోదు మరియు సవరణ, మార్పులు చేసుకొనుటకు అవకాశం ఉన్నందున మీ మీ గ్రామములోని బూత్ లెవెల్ అధికారులు శనివారం. అదివారం రెండు రోజులు ఓటరు ప్రత్యేక నమోదు కార్యక్రమం స్పెషల్ కాంపెయిన్ కలదు. కావున మీరు మీ సంబందిత పోలింగ్ కేంద్రం వద్ద ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ధరఖాస్తులు సమర్పించగలరు కావున ఇట్టి అవకాశన్ని సంద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

# మున్సిపల్ చైర్మన్ ను శాలువాతో సత్కరించిన గౌడ సోదరులు



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని శ్రీ కంఠమహేశ్వర స్వామి ఉత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో సహకరించి కృషి చేసినటువంటిమున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ను గౌడ సోదరులు మున్సిపల్ కార్యాలయంలో కృతజ్ఞతలు తెలియజేస్తూ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు చింతకింది అంజయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ గోపగొని లక్ష్మణ్, బొడిగె బాలక్రిష్ణ,నాయకులు ఉడుగు శ్రీనివాస్(అడ్వకేట్), మునుకుంట్ల సత్యనారాయణ, ఉష్కాగుల రమేష్, ఉడుగు మల్లేష్, తొర్పునూరి వెంకటేష్, చెవ్వగొని వెంకటేష్, బత్తుల లక్ష్మయ్య, వర్కాల రవి తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల లో క్యాన్సర్ ఆసుపత్రికి.అనుమతి.ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల శుక్రవారం





ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నివాసంలో విలేకరు సమావేశంలో మాట్లాడుతూ పట్టణంలో క్యాన్సర్ చికిత్స ఆసుపత్రి ఉత్తర తెలంగాణ లో నాలుగు ఆసుపత్రులలో ఒకటి మంచిర్యాలకు మంజూరు కావడం హర్షం వ్యక్తం చేశారు. మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ లకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేయబోతున్నట్లు చెప్పారు. ముల్కల్ల నుంచి బసంత్ నగర్ అనుసంధానం గా గోదావరి నది పై బ్రిడ్జి నిర్మాణం ప్రక్రియ ఆరంభమైందన్నారు. బ్రిడ్జి నిర్మాణం జరిగితే దూరభారం తగ్గుతుందని తెలిపారు. డిసెంబరు లో వేంపల్లి పరిశ్రమల నిలయంగా మారుస్తున్న తరుణంలో బసంత్ నగర్ లో ఎయిర్ పోర్ట్ మంజూరు కావడం పరిశ్రమల ఏర్పాటుకు దోహదం చేస్తుందని తెలిపారు. మంచిర్యాల లో రెండవ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ట్రామా ఆసుపత్రి వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ప్రాంగణంకు, క్యాన్సర్, ఆయుష్ ఆసుపత్రులు ఐటీ ఐ ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. 81 కోట్లు కోర్టు భవనాలు నిర్మాణంకు మంజూరు అయినట్లు తెలిపారు. అలాగే కాగజ్ నగర్ కు వెళ్లాల్సిన ఈఎస్ ఐ ఆసుపత్రి మంచిర్యాల కు మంజూరైందని కలెక్టర్ కార్యాలయం పక్కన స్థలం కేటాయించిన ట్లు వివరించారు. రాళ్ళవాగు పై వంతెన నిర్మాణం, వంద ఫీట్ల రోడ్ కు ఉన్న ఆటంకాలను తొలగిస్తామని చెప్పారు. మంచిర్యాలలో నిరుపేద లకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందిస్తామని ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. మంచిర్యాల లో 12 ఎకరాల్లో ఇండోర్, అవుట్ డోర్ స్టేడియం నిర్మాణం ప్రారంభమవుతుందని తెలిపారు. మంచిర్యాల లో సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ రైళ్లు నిలిపేల కృషి చేస్తానని తెలిపారు ఈసమావేశంలో డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిపై కేటీఆర్ విమర్శలు

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



హైదరాబాద్: బీఆర్ఎస్ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పై తీవ్ర విమర్శలు గుప్పించారు. అదానీ అంశంలో కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో ఒక విధంగా, తెలంగాణలో మరో విధంగా మాట్లాడుతున్నారని, ఇది రెండుముఖ ధోరణి అని ఆయన ఆరోపించారు.కేటీఆర్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, "అదానీని అవినీతిపరుడు అని విమర్శించే రాహుల్ గాంధీ, అతనితో తెలంగాణ కాంగ్రెస్ చేసుకున్న ఒప్పందాలపై మౌనంగా ఎందుకు ఉన్నారు?" అని ప్రశ్నించారు. అదానీతో సంబంధాలపై తక్షణమే తెలంగాణ ప్రభుత్వం ఒప్పందాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.విమర్శల ముఖ్యాంశాలు:"అదానీ విషయంలో మహారాష్ట్ర లాంటి రాష్ట్రాలు ఒప్పందాలు రద్దు చేసుకోగలిగితే రేవంత్ రెడ్డి ఎందుకు చేయలేకపోతున్నారు?" అని ప్రశ్నించారు."అదానీతో గజదొంగ అన్న రేవంత్, తెలంగాణలో మాత్రం అతనికి గజమాల వేస్తున్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ రెండుముఖ ధోరణిని వెల్లడిస్తోంది."""స్కిల్ యూనివర్శిటీకి అదానీ నుండి రూ.100 కోట్లు తీసుకోవడం సరైందా? రాహుల్ గాంధీ దీనిపై జవాబు చెప్పాలి."అదానీపై విరుచుకుపడే రాహుల్ గాంధీ, తెలంగాణలో అదానీతో వ్యవహారాలను సజావుగా కొనసాగించడం విచిత్రమని అన్నారు.కేటీఆర్ ఇంకా పేర్కొన్నారు, "తెలంగాణ ప్రభుత్వం అదానీకి ఎలాంటి వ్యాపార అవకాశాలు ఇవ్వలేదని, అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం అతనికి ఎర్రతివాచీ పరచిందని" అన్నారు. అదానీ వ్యవహారం భారతదేశ ప్రతిష్ఠను దెబ్బతీసిందని, దీనిపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) విచారణ జరగాల్సిన అవసరం ఉందని అన్నారు.కేటీఆర్ చేసిన ఈ విమర్శలు తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారాయి, మరియు కాంగ్రెస్ పార్టీకి గట్టి దెబ్బ కొట్టాయి.

# సకల సౌకర్యాలతో సిద్ధమవుతున్న హుజరాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్

ప్రతి గదిని పరిశీలించి పని విధానాన్ని సూచించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా ఏర్పాట్లుప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఏది చేసిన కొత్తగా ఉంటుంది. అందులో భాగంగానే హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కూడా సకల సౌకర్యాలతో ప్రజలకు అన్ని విధాల ఉపయోగపడేలా తీర్చిదిద్దుతున్నారు. శుక్రవారం హుజురాబాద్ క్యాంప్ ఆఫీసు పనులను పరిశీలించిన ఆయన ప్రతి గదిని ఎలా డిజైన్ చేయాలో సూచించారు. ప్రజల అవసరాల నిమిత్తం క్యాంప్ ఆఫీసుకు వస్తే అన్ని విధాల ఏర్పాటు చేసేలా తీర్చిదిద్దుతున్నారు. ప్రజలతో మాట్లాడడానికి ప్రత్యేక ఆఫీస్ తో పాటు మీటింగ్ లో పెట్టుకునేందుకు అనుగుణంగా ఉండేందుకు కాన్ఫరెన్స్ హాల్ ని కూడా అత్యధికంగా తీర్చిదిద్దుతున్నారు. అలాగే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున షెడ్ ఏర్పాటు చేసి వాహనాలను కూడా నిలిపేందుకు వీలుగా నూతన నిర్మాణం మొదలుపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ అతి త్వరలోనే హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ అన్ని ఏర్పాట్లతో ప్రజలకు అందుబాటులోకి వస్తుందన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు ఎలాంటి అవసరాలు, సమస్యలున్న ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కు వచ్చి తమ సమస్యలు చెప్పుకోవచ్చు అన్నారు. సమస్యల కోసం వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మంచి నీటి ఏర్పాటుతోపాటు భోజన సదుపాయం కూడా కల్పించేలా వసతులు చేపడతామని అన్నారు. ఇకపై నియోజకవర్గ ప్రజలకు ఏ చిన్న ఇబ్బంది ఉన్న క్యాంప్ ఆఫీస్ కి వచ్చి సమస్య తెలిపితే వెంటనే ఆ సమస్య పరిష్కారం చేసేందుకు సిద్ధంగా ఉంటానని అన్నారు.

# ఏం సాధించారని సంబరాలు జరుపుకుంటున్నారు

/దూడల బిక్షం గౌడ్ మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సంవత్సర సంబరాలు జరుపుకోవడం సిగ్గుచేటని, భారతీయ జనతా పార్టీమీ సంబరాలను తీవ్రంగా ఖండిస్తూ వ్యతిరేకిస్తున్నధని, ఏం సాధించారని సంబరాలు జరుపుకుంటున్నారని మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి దూడల భిక్షం గౌడ్ అన్నారు.రేవంత్ రెడ్డి 6 గ్యారంటీలు 66 వాగ్దానాలు ,420 బూటకం మాటలతో అధికారంలోకి వచ్చి ,100 రోజులలో పూర్తి చేస్తానన్న సంక్షేమ పథకాలు 6 గ్యారంటీలు 365 రోజులు పూర్తయిన అమలు చేయలేకపోయారు.రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తియించారు.మీరు, మీ మంత్రివర్గ భాష తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు .ఏమి చేయలేని ముఖ్యమంత్రిగా మిగిలిపోయిన నీవు, తప్పును కప్పిపుచ్చుకోవడానికి బిజెపి పార్టీ నాయకుల ను వ్యక్తిగతంగా దూషించటం తప్ప నీవు చేసింది ఏమీ లేదు. ప్రజలను దారి మళ్ళించడం నీ బ్లాక్ మెయిల్ రాజకీయాలకు నిదర్శనం. హైదరాబాద్ లో ఇండ్లను కూల్చి వేయటం,మూసి నది ప్రక్షాళన పేరుతో దోపిడి చేయటం,ప్రజలను మభ్యపెట్టి నీ అసమర్ధతను కప్పిపుచ్చుకోవటం తప్ప నీవు సాధించింది ఏమీ లేదు.అన్ని వర్గాల ప్రజలు నీకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. ముఖ్యంగా ఉద్యోగస్తులు , రైతులు,మహిళలకు నేలకు 2500 హామీ ఏమైందిరైతులకు రైతుబంధు బందు చేశావు .500 రూపాయలు బోనస్ లేదు.కౌలు రైతులకు ఇచ్చిన హామీలు ఏమైనవి. చదువుకున్న విద్యార్థినిలకు స్కూటీ ఇస్తున్న హామీ ఏమైంది.పేదింటి పెళ్లిలకు తులం బంగారం లక్ష రూపాయలు ఎక్కడ వేశావు .నిరుద్యోగులకు నెలకు 3000 రూపాయల నిరుద్యోగ భృతి ఏమైంది .రైతు రుణమాఫీ నేటికీ పూర్తిగా చేయలేకపోయావు.అమలు గాని పథకాలతో ఓటర్లను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి పిచ్చి కూతలు మాట్లాడుతున్నావు తప్ప ,నీవు ఈ రాష్ట్రానికి ఓరగా పెట్టింది ఏమీ లేదు ?నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడటం నేర్చుకో నీ కాంగ్రెస్ క్యాడర్ను చూసి మురిసిపోకు .నీ యాషా బాషా నీ అసమర్ధత పాలన చూసి నీ క్యాడర్ కూడా ప్రజల వద్దకు వెళ్ళలేను దుస్థితి ఏర్పడింది .నీలాగే కేసీఆర్ నియంతగా అహంకారంతో మాట్లాడి కనుమరుగై ఫామ్ హౌస్ లో పడుకున్నాడు.ఓ అసమర్ధ అసభ్య పదజాల రేవంత్ డిసెంబర్ మొదటి వారం నుండి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నీ అసమర్ధ పాలనను నీ దోపిడి విధానాన్ని నీ బ్లాక్ మెయిల్ రాజకీయాలు ఎండ కట్టడానికి భారతీయ జనతా పార్టీ సిద్ధం.ప్రతి మండలంలో కాంగ్రెస్ అవినీతి అసమర్ధత సంవత్సర పాలనను ఎండగట్టడానికి బిజెపి కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ పత్రికా సమావేశంలో గుజ్జుల సురేందర్ రెడ్డి,కంచర్ల గోవర్ధన్ రెడ్డి చినుకుని మల్లేశం యాదవ్,కైరం కొండ అశోక్,ఊడుగు యాదయ్య గౌడ్,ముత్యాల భూపాల్ రెడ్డి, ఉడుగు వెంకటేశం గౌడ్, కట్ట కృష్ణ, ఫకీరు శ్రీనివాస్ రెడ్డి,పబ్బు వంశీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఫీజు బాధలు తీరేది ఎన్నడు

స్కాలర్షిప్ రాక అంధకారంలో విద్యార్థుల భవిష్యత్తు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజు
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్





తెలంగాణ రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలను పట్టించుకోకుండా పాలన కొనసాగుతుందని,6300 కోట్లు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు అన్నారు. శుక్రవారం రోజున చౌటుప్పల్ మండల కేంద్రంలో అరవిందో జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ సభ్యత క్యాంపియన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ మాదిరిగానే ఈ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరించిందని తెలిపారు. మూడు సంవత్సరాలుగా స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్ రాక విద్యార్థులు అల్లాడిపోతున్నారని తెలిపారు. మూడు సంవత్సరాల నుంచి 6300 కోట్లు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయి,పత్రికా ప్రకటనకే పరిమితం అవుతున్న ఈ ప్రభుత్వం హామీల విషయంలో శూన్యం ప్రదర్శిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ప్రైవేట్ యాజమాన్యాలు కళాశాలల బందు చేసే పరిస్థితి నెలకొన్నదని తెలియజేశారు. విద్యార్థులు రోడ్లపై నిరసన కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణలో విద్యార్థుల సమస్యల గోడును వినేది ఎవరని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యారంగ సమస్యలను ఫీజు రియంబర్స్ స్కాలర్షిప్లను విడుదల చేయాలని కోరారు, లేనియెడల జిల్లాలో ఎక్కడికక్కడ మంత్రులను ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని హెచ్చరించడం జరుగుతుంది , ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ మండల ఉపాధ్యక్షులు తిగుళ్ల శ్రీనివాస్, నాయకులు శ్రవణ్,అజయ్,నందు,బన్నీ,శిరీష,పల్లవి,రాధిక తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న పేదలకు అండగా నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నాగార్జున సాగర్ నియోజక వర్గం:నవంబర్:22



ఎల్ఓసి ద్వారా 3 లక్షల రూపాయల పైచిలుకు , సీఎం ఆర్ ఎఫ్ చెక్కు ద్వారా 60 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేత..నియోజకవర్గ సామాన్య బడుగు బలహీనవర్గాల ప్రజలకు అన్నివేళలా అండగా ఉంటున్న ఎమ్మెల్యే కుందురు జయవీర్ రెడ్డినల్గొండ జిల్లా హాలియా మున్సిపాలిటీ ఆరో వార్డుకు చెందిన శీలం వెంకటయ్య గత 20 సంవత్సరాలుగా గణేష్ భవన్ హొటల్లో పని చేస్తూ జీవితం కొనసాగిస్తూన్నాడు.ఇటీవల అనారోగ్య కారణంగా నిమ్స్ హాస్పటల్లో చేరడంతో విషయం తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ గౌనిసుధారాణి రాజా రమేష్ యాదవ్ అట్టి విషయాన్ని స్థానిక శాసనసభ్యులు కుందూరు జైవీర్ కి తెలియజేసి వారి కుటుంబ పరిస్థితుల గురించి వివరించి వారికి తక్షణ సాయం కింద 3 లక్షల రూపాయల పైచిలుకు ఎల్ వో సి ని అందజేసి వారి కుటుంబానికి అండగా శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ఉండడం జరిగింది, అంతేకాకుండా ప్రైవేట్ హాస్పిటల్ నందు చూయించుకున్నటువంటి బిల్లులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా 60 వేల రూపాయల చెక్కు రావడం జరిగింది. ఈరోజు ఉదయం శీలం వెంకటయ్య పనిచేసినటువంటి గణేష్ భవన్ దగ్గరకు వారి కుటుంబ సభ్యులను పిలిపించి శీలం వెంకటయ్యకు అక్కడే చెక్కును అందజేయడం జరిగింది. అంతేకాకుండా అన్నివేళలా కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఆ సన్నివేశాన్ని చూసిన అక్కడ ఉన్నటువంటి ప్రజలందరూ కూడా ఎమ్మెల్యే జయవీర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. సామాన్యుల పట్ల ఎమ్మెల్యే గారి దాతృత్వంనీ అందరూ కూడా అభినందించడం జరిగింది. నియోజవర్గ బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి ఏ ఆపదొచ్చిన ఆదుకుంటానని తెలపడం జరిగింది..ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్, హాలియ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి సాగర్ మున్సిపాలిటీ కౌన్సిలర్ రామకృష్ణా, కాంగ్రెస్ నాయకులు పొదిల కృష్ణ ,మురళి కృష్ణ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఎడవల్లి రంజిత్ సురభి హరిబాబు కరెడ్ల నరసింహ , మహేష్ , శ్రీకాంత్, మరియు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుపై దాడి చెసినవారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాలమహానాడు స్టేట్ సెక్రటరీ జనరల్ బొల్ల మల్ల నర్సింగ్ రావు**

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

నిత్యం ప్రజల సమస్యలపై వార్తలు రాస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉన్న జర్నలిస్టులపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, జర్నలిస్టులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ చరవాణి ద్వారా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ భూ అక్రమణలపై వార్త కథనాలు రాసిన సినియర్ జర్నలిస్టు మద్దయ్యపై దాడి చెసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకొవాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య డిసిపి, ఎసిపి లను ఆదేశించారు. జర్నలిస్టు మద్దయ్యపై జరిగిన దాడి విషయం దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, దాడికి గురైన జర్నలిస్టు మద్దయ్య, మాలమహ నాడు సెక్రటరీ జనరల్ బొల్లమల్ల నర్సింగ్ రావు లు డిల్లీ పర్యటనలో వున్న రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు పొన్ లో వివరించారు. వెంటనే స్పందించిన చైర్మన్ బక్కి వెంకటయ్య పేట్ బషిరాబాద్ డిసిపి కోటిరెడ్డి, మేడ్చల్ ఎసిపి లకు పొన్ చెసి సంఘటన పై ఆరా తీసి నిందితులపై బిఎన్.ఎస్,ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల చట్టం కింద కేసు నమోదు చేసినందున విచారణను త్వరగా పూర్తి చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వెంటనే స్పందించిన చైర్మన్ కు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, మాల మహానాడు స్టేట్ సెక్రటరీ జనరల్ బొల్లమల్ల నర్సింగ్ రావు, జర్నలిస్టు మద్దయ్య లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ మాట్లాడుతూ...సైబారబాద్ కమిషనరేట్ పరిధిలోని దుండిగల్ పోలీస్ స్టేషను పరిధిలో ప్రభుత్వ భూములను, చెరువును అక్రమించి వెంచర్ చేస్తున్న ఈ భూఅక్రమాలపై వరుస కథనాల రాయడంతో స్పందించిన తహసీల్దారు, నీటిపారుదల శాఖ అధికారుల విచారణకు వెళ్ళిన సమయంలో వార్త సేకరణకు ఇతర జర్నలిస్టు లతో కలిసి వెళ్ళిన జర్నలిస్టు మద్దయ్య పై దుండగుల ముఠా సాముహిక దాడి చెసి గాయపర్చారన్నారు. నిందితులపై దుండిగల్ పోలీసులు బిఎన్ ఎస్, ఎస్సీ, ఎస్టి అత్యచారాల నిరోధక చట్టం కింద కేసులు నమోదు చెసినందున పోలీసులు విచారణ పూర్తి చెసి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములు చెరువులను అక్రమణలపై రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా కొరడా జులిపిస్తున్న నేపధ్యంలో ప్రజా శ్రేయస్సు ప్రభుత్వ భూములను కాపాడేందుకు వార్తలు రాసిన జర్నలిస్టు మద్దయ్యకు రక్షణ కల్పించాలన్నారు.

## పేదల హక్కుల కోసం పోరాడే పార్టీ బీఎస్పీ

తగరం సుభాష్ చంద్రబోస్
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




పేద ప్రజలకు సామాజిక న్యాయం దక్కాలంటే బహుజన్ సమాజ్ పార్టీతోనే సాధ్యమవుతుందని బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు తగరం సుభాష్ చంద్రబోస్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు తగరం సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో జన కళ్యాణ్ దివస్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ పేదల కోసం పేదల హక్కుల కోసం అండగా ఉన్న ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అన్నారు. సమాజంలో సమానమైన హక్కులు, పేద వర్గాలకు సామజిక న్యాయం దక్కాలన్నా బీఎస్పీ అధికారంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ ఇంచార్జి నేరల్ల ప్రభుదాస్, సీనియర్ నాయకుడు మస్కు నర్సింహా, మండల అధ్యక్షుడు మాధ రమేష్, మున్సిపల్ అధ్యక్షుడు కత్తుల పరమేష్, ప్రధాన కార్యదర్శి సుక్క రాములు, తూర్పుంటి రాములు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు జిల్లా స్థాయి పోటీలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్లగొండ: జిల్లా : నవంబర్:22



ఉత్తర ప్రదేశ్ చెందిన సువాష్ ఎల్ వై ఐఏఎస్ జీవితం దివ్యాంగులకు ఆదర్శమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు మేకల అభినవ్ స్టేడియం లో నిన్న అనగా గురువారం నాడు దివ్యాంగుల పరుగు పందెం పోటీలు జెండా ఊపిరి ప్రారంభించారు అనంతరం మాట్లాడుతూ సెల్వాయి టెక్నో లో పారా ఒలింపిక్స్ లో రెండుమర్లు మోడల్ సాధించి దేశానికి వన్నెతెచ్చారన్నారు. జిల్లా స్థాయిలో జూనియర్ సీనియర్స్ క్యారమ్స్ పోటీలు చెస్ షార్ట్ పుట్ వీల్ చైర్ పరుగు పందెం పోటీలు నిర్వహిస్తున్నానట్లు తెలిపారు.గెలుపొందిన క్రీడాకారులు ఈనెల 25 నుంచి రాష్ట్రస్థాయిలో జరిగే దివ్యాంగుల పోటీలకు పంపుతామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కృష్ణ వేణి యువజన క్రీడల అధికారి విష్ణుమూర్తి విమల నిర్మల లావణ్య కుమారి హరిత సునీత నాగమణి గణేష్ వెంకట్ రెడ్డి నాగిరెడ్డి పాల్గొన్నారు.

## కంటి శస్త్ర చికిత్సలను వినియోగించుకోవాలి. .. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మొదటి రోజు విజయవంతంగా జరిగిన 4 కంటి శస్త్ర చికిత్సలు
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :




జిల్లా అస్పత్రిలో 15 లక్షల రూపాయలతో కంటి ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేశామని, ఈ రోజు కంటి శస్త్ర చికిత్సలను ప్రారంభించామని,ఈ సదుపాయాన్ని పేషంట్స్ జిల్లా ప్రజలు వాడుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శు క్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.శుక్రవారం జిల్లా ఆసుపత్రిలో కంటి ఆపరేషన్ థియేటర్ ప్రారంభమైందని, మొదటిరోజు విజయవంతంగా 4 కంటి శస్త్ర చికిత్సలు ఆప్తామాలజిస్ట్ వైద్యులు డాక్టర్ సబీహా మరియు డాక్టర్ సింధూర నిర్వహించారని అన్నారు. కంటి శస్త్ర చికిత్స అవసరమైన వారు ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదించాలని, నైపుణ్యం అనుభవం కలిగిన వైద్యులు, అవసరమైన పరికరాలు అందుబాటులో ఉన్నాయని, వీటిని అవసరం ఉన్న ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## కార్పోరేట్ కు దీటుగా ప్రభుత్వ వైద్య సేవలు... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

రోగుల ఫైల్ (కే షీట్)లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు వైద్య సేవలు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో నూతనంగా తయారు చేసిన పేషంట్స్ ఫైల్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,మాతా శిశు ఆరోగ్య కేంద్రం, జిల్లా ఆసుపత్రిలో ఇన్ పేషెంట్ ల రిపోర్ట్స్, డిశ్చార్జ్ సమ్మరీ భద్రపర్చేందుకు నూతనంగా ఫైల్ లను తయారు చేయడం జరిగిందని, కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా మన ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు సేవలు అందుతున్నాయని కలెక్టర్ తెలిపారు.గత 4 నెలల కాలంలో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య, ఆర్థోపెడిక్ శస్త్ర చికిత్సలు , డెంటల్ శస్త్రచికిత్సలు,స్కానింగ్ సేవలు చిన్నపిల్లల వైద్యం ఔట్ పేషెంట్ మరియు ఇన్పేషెంట్ సేవలు,కంటి శస్త్ర చికిత్సలు, టీ -హబ్ ద్వారా 56 రకాల రక్త పరీక్షలు, ఇతర వైద్య చికిత్సలు అధికంగా జరుగుతున్నాయని అన్నారు. ఇన్ పేషెంట్ రోగుల రికార్డు నిర్వహణకు ఉపయోగపడే విధంగా ఫైళ్లను తయారు చేసినందుకు సూపరింటెండెంట్ నీ మరియు సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. జిల్లా లో ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మరింత మెరుగైన వైద్య చికిత్సల అందించే దిశగా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, వైద్యాధికారులు డాక్టర్ వాసు దేవరెడ్డి డాక్టర్ స్రవంతి ,డాక్టర్ భార్గవి , తదితరులు పాల్గొన్నారు



## బాధితునికిఎల్ఓసిఅందజేసిన ఎమ్మెల్యే సునీత రెడ్డి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 22 :

మెదక్ జిల్లా. శివంపేట మండలం, శభాష్ పల్లి గ్రామానికి చెందిన షేక్ షాహీనోద్దీన్ అనారోగ్యంతో హైదరాబాద్ పంజాగుట్ట ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. 1,50,000 ఎల్ ఓసి పత్రాన్ని హైదరాబాద్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అందించారు.ఈ కార్యక్రమంలో బాధితుని కుటుంబ సభ్యులు, శభాష్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ పార్వతి సత్యం, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పంట అవశేషాలకు నిప్పు పెట్టడంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోంది ...

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి
వరి కొయ్యలు నేలలో కలియ దున్నే పద్దతి అవలంభించాలి
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

వరి పంట కోత అనంతరం పంట అవశేషాలకు నిప్పు పెట్టడం వలన పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.గతంలో వరి పంట కోత అనంతరం వరి గడ్డిని కోసి గడ్డి వాములుగా దాచుకొని పశువులకు మేతగా వాడుకునేవారని, కూలీల కొరత, హార్వెస్టర్ వినియోగం పెరిగాక, పై పై నే వరి గడ్డిని కోయడం వలన గడ్డి కట్టలు కట్టేందుకు పనికి రాక, అలానే వదిలి వేసి తర్వాతి పంట వేసుకునేందుకు పంట అవశేషాలను కాల్చడం చేస్తున్నారని, ఈ చర్యతో పర్యావరణానికి పెను ప్రమాదం అని అన్నారు.పంట అవశేషాలు తగలబెట్టడం వల్ల ఉత్పత్తి అయ్యే వేడి భూమిలోకి దాదాపు ఒక సెంటీమీటర్ లోతు వరకు వ్యాపించడం వలన భూమి ఉష్ణోగ్రత 33.8 డిగ్రీల నుండి 42.2 డిగ్రీల వరకు పెరిగి, భూమిపై ఉండే పొరలలో తేమ ఆవిరైపోవడంతో పాటు, ఉపయోగకరమైన బ్యాక్టీరియా శిలీంద్రాలు నశించిపోయి భూమి సారం, సేంద్రియ నాణ్యత దెబ్బతింటుంది అన్నారు.వరి కొయ్యలు నేలలో కలియ దున్నడం వల్ల ఎకరానికి దాదాపు టన్ను ఎరువు తయారవుతుందని, మొక్కలకు 2 శాతం యూరియా,4 శాతం పాస్ఫరస్ అదనంగా లభిస్తుందని , సేంద్రియ ఎరువుగా ఉపయోగపడి, సేంద్రియ కర్బన శాతం పెరిగి దిగుబడులు ఐదు నుంచి పది శాతం పెరుగుతాయన్నారు. ఒకసారి కొయ్య కాళ్ళను కాల్చితే వ్యవసాయం 20 ఏళ్లు వెనుకబడినట్లేనని, మట్టిలో కోటాను కోట్ల సూక్ష్మ జీవులు ఉంటాయని, పంటలకు మేలు చేసే మిత్ర పురుగులు కూడా కొయ్య కాళ్ళను తగలబెట్టినప్పుడు చనిపోతాయని ఆయన తెలిపారు.రోటవేటర్ తో దున్నడం వల్ల కొయ్య కాళ్ళను చిన్న చిన్న ముక్కలుగా పౌడర్ గా మార్చవచ్చని, తర్వాత రెండు బస్తాల సూపర్ వేసి దున్నితే భూమి సారవంతంగా మారుతుందని, దీని వల్ల 10 ట్రాక్టర్ల మట్టి వేసినట్లు అవుతుందని, ఎకరాకు భూసారం పెరిగి పంట దిగుబడి పెరుగుతుందని ఆయన తెలిపారు.

భూ భౌతిక స్థితికి పెను విఘాతం కలిగే పనులు చేయరాదని, పంట అవశేషాలను తగలబెట్టడం వల్ల కలిగే నష్టాల పై అవగాహన కలిగి వరి కొయ్యలు నేలలో కలియ దున్నే పద్దతి అవలంభించాలని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఆదిరెడ్డి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం

ప్రజా గొంతుకు న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో శు క్రవారం రోజున నిత్య అన్నప్రసాదం వితరణ కార్యక్రమంలో భాగం పంచుకున్నటువంటి భక్తులు బోరం రాజశేఖర్ రెడ్డి రమ్య దంపతులు వారి కుమారులు సాత్విక్ రెడ్డి రిత్విక్ రెడ్డి మరియు గోశిక బాలరాజు సరితా దేవి దంపతులు శు క్రవారం రోజు అయ్యప్ప స్వామి దీక్షాపరులకు అన్నప్రసాదం వితరణ నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు.వారికి దేవాలయ కమిటీ సన్మానం నిర్వహించారు .ప్రతినిత్యం అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతున్న సందర్భంలో చౌటుప్పల పరిసర ప్రాంత భక్తులు యొక్క కార్యక్రమంలో దాతలుగా భాగం పంచుకోవాలని దేవాలయ కమిటీ కోరుచున్నది. ఈ కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపకు అధ్యక్షులు మురళి గురుస్వామి, దేవాలయ కమిటీ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి, తూర్పాటి శంకర్, చింతల సాయిలు, గురుస్వామి, ఉప్పు ఆంజనేయులు గురుస్వామి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి గారు, సుక్క సుదర్శన్ స్వామి, తిరందాసు జగన్నాథం, బొడ్డు రాజేందర్ రెడ్డి, రాజశేఖర్ స్వామి, వెంకటస్వామి, కేతరాజు మహేష్ స్వామి, శీను స్వామి, నరసింహస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల వృద్ధుల వితంతువుల పెన్షన్లు వెంటనే పెంచాలి

విహెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పెరిక శ్రీనివాసులు డిమాండ్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి బీనల్లగొండ: నవంబర్ :22



వికలాంగుల హక్కుల పోరాట సమితి నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వికలాంగుల పెన్షన్ 4016 నుండి 6000, కు వృద్దుల వితంతువుల పెన్షన్ 2016 నుండి 4000 కు పెంచాలని డిమాండ్ తో నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాడు ఐదో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా విహెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెరిక శ్రీనివాసులు మాట్లాడుతూ: కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు వృద్ధులకు వితంతువుల కు ఇచ్చిన మాట ప్రకారం వెంటనే పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు.అలాగే మహిళలకు మాదిరిగా వికలాంగుల పురుషులకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పించాలని లేని పక్షంలో మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ఉద్యమం త్రివతారం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర జిల్లా నాయకులు హరి కుమార్ సైదులు వెంకన్న శంకర్ నాగయ్య ముత్తయ్య మస్తగిరి బాలకృష్ణ అన్ని మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# 149 అక్రమ ఇసుక తరలింపు వాహనాల పట్టివేత... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

25 లక్షల 99 వేల జరిమానా వసూలు
సాండ్ ట్యాక్సీ ద్వారా 24 గంటల్లో ఇసుక డెలీవరి
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :




పెద్దపెల్లి జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో నవంబర్ 21 నాటికి అక్రమంగా ఇసుక తరలిస్తున్న 149 వాహనాలను నిర్బంధించి 25 లక్షల 99 వేల 790 రూపాయల జరిమాన వసూలు చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం పెద్దపల్లి జిల్లాలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న 86 ట్రాక్టర్లు, 63 టిప్పర్లు, ను పట్టుకొని కేసులు బుక్ చేశామని, వీరి వద్ద నుంచి ఇప్పటి వరకు 25 లక్షల 99 వేల 790 రూపాయల జరిమాన వసూలు చేశామని అన్నారు.ఇక నుంచి జిల్లాలో అక్రమంగా ఇసుక తరలించే ట్రాక్టర్ నుంచి 25 వేల రూపాయలు, టిప్పర్ నుంచి లక్ష రూపాయల జరిమానా వసూలు చేయడం జరుగుతుందని, ఇదే కాకుండా అక్రమ ఇసుక రవాణా దారుల పై సెక్షన్ 379,21 ఎంఎండిఆర్ యాక్ట్ 1957 , పీడి యాక్ట్ ల క్రింద కేసు బుక్ చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.పెద్దపల్లి జిల్లా ప్రజలు ఇసుకను ఆన్ లైన్ ద్వారా సాండ్ ట్యాక్సీ నందు బుక్ చేసుకోవాలని, బుక్ చేసుకున్న 24 గంటలలో ఇసుక డెలివరీ చేయడం జరుగుతుందని, సాండ్ ట్యాక్సీ విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మహిళా సాధికారతకు వీ-హబ్ తోడ్పాటు...జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :




జిల్లాలోని మహిళల సాధికారత సాధన కోసం వీ-హబ్ తోడ్పాటు అందిస్తుందని, దీనిని వినియోగించుకొని మహిళలు పారిశ్రామికవేత్త లుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వీ- హబ్ ప్రతినిధులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణా శ్రీ తో కలిసి సమావేశమయ్యారు. మహిళ సంఘాల చే ఏర్పాటు చేసే చిన్న, కుటీర పరిశ్రమలు, వాటి ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించడం, లాభసాటిగా మహిళలు వ్యాపారం చేయడానికి అవసరమైన శిక్షణ తదితర అంశాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలోని ప్రసక్తి మహిళా సంఘాలకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ఏర్పాటు చేసే వ్యాపారాలకు మంచి మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా పని చేయాలని అన్నారు.వీ-హబ్ ప్రతినిధులు అందించే సహకారాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని, మన జిల్లాలో మహిళా సాధికారత దిశగా మనమంతా పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వీ-హబ్ ప్రతినిధులు సీతా, జహీద్ అక్తర్ షేక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టీ.జే.ఎం.యూ అనుబంధంతో స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
టీ.జే.ఎం.యు స్టేట్ జాయింట్ సెక్రెటరీనీ స్వేచ్ఛ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.







భద్రాది కొత్తగూడెం జిల్లా,చర్ల మండలంలో టి.జే.ఎం.యూ వ్యవస్థాపక, రాష్ట్ర అధ్యక్షులు ఐ. ప్రభాకర్ జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ ఎన్నికలో అధ్యక్షులు గా సామల.ప్రవీణ్ ను కమిటీ సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూఈ నేపథ్యంలోనే జర్నలిస్టులకు ప్రభుత్వాలు చేసే సాయాన్ని చూడాల్సి ఉంటుంది. ఇతర వృత్తులకంటే భిన్నమైంది కాబట్టి ప్రభుత్వాలు ఇదొక సోషల్ ఆబ్లిగేషన్‌గా జర్నలిస్టులకు, వారి కుటుంబాలకు వైద్య సౌకర్యం, పింఛన్ సౌక ర్యం, ప్రయాణ రాయితీలు తదితర సహాయాలు చేస్తుంటాయి.సమాచార సేకరణ కోసం విలేఖరులకు ప్రభుత్వం ఇచ్చే అక్రెడిటేషన్ (గుర్తింపు) మాత్రం ప్రభుత్వాలు బాధ్యతగా ఇవ్వాలి,చర్ల మండల కేంద్రంలో ప్రజా సమస్యల విషయమై ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ప్రతీ ఒక్క సభ్యులు ఉండాలని స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ సభ్యులు సహకారంతో ఈ ప్రెస్ క్లబ్ నడుస్తుందని, ప్రతీ ఒక్క సభ్యులు అందుబాటులో ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వలబోజుసుదర్శన చారి (టీ.జే.ఎం.యు.జాయింట్ సెక్రెటరీ)బీ అధ్యక్షులు సామల ప్రవీణ్, ఉపాధ్యక్షులు తోటపల్లి రమణ, కార్యదర్శి చల్లగుండ్ల సతీష్, సహాయ కార్యదర్శి సిరిపురపు నాగేశ్వరరావు, ప్రచార కార్యదర్శి అశోక్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ నాని, కోశాధికారి జె. సత్యనారాయణ,కమిటీ సభ్యులు శ్రీను,వరప్రసాద్,ఎస్.టి కుమార్ పాల్గొన్నారు.

# రైతులకు సకాలంలో ధాన్యం డబ్బులు అందేలా చర్యలు... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

24 గంటల వ్యవధిలో ట్రక్ షీట్ జనరేట్ చేయాలి
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :






రైతుల వద్ద నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించిన డబ్బులు సకాలంలో రైతులకు అదేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని , రామగిరి మండలాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు.రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామం, మంథని మండలం ఏక్లాస్ పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి కొనుగోలు చేసిన ధాన్యం రిజిస్టర్ లను పరిశీలించారు. కోనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులతో ఎన్ని ఎకరాలలో పంట సాగు చేశారు, ఎంత దిగుమతి వచ్చింది, కోనుగోలు కేంద్రాలకు పంట తెచ్చి ఎన్ని రోజులు అవుతుంది, తేమ శాతం ఎంత ఉంది, టార్పాలిన్ కవర్లు ఇస్తున్నారా మొదలగు వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో రైతులు ధాన్యం 24 గంటలు వ్యవధిలో ట్రక్ షీట్ జనరేట్ చేయాలని అన్నారు. రైతులకు ధాన్యం డబ్బులు సకాలంలో అందేలా చూడాలని అన్నారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం ప్రత్యేకంగా క్వింటాళ్లుకు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని, ఇది ప్రత్యేకంగా రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని అన్నారు. ధాన్యం అమ్మే సమయంలో రైతులు సమర్పించిన బ్యాంకు ఖాతాల్లో బోనస్ డబ్బులు పడ్తాయని అన్నారు.మద్దతు ధర పై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచామని అన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉంటూ పంటకు టార్పాలిన్ కవర్లు కప్పాలని కలెక్టర్ తెలిపారు. 17 శాతం తేమ రాగానే వడ్లకు కాంటా వేయాలని, కోనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఓపిఎంఎస్ లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట రామగిరి మండల తహసిల్దార్ రామచందర్ రావు, మంథని ఏడిఎం అంజలి , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతిని పటిష్టం చేసే అవసరం ఎంతైనా ఉంది: రాష్ట్రపతి

ప్రజా గొంతుక డెస్క్ న్యూస్
హైదరాబాద్: నవంబరు 22



హైదరాబాద్ భారతీయ సంస్కృతి ఆచారాలను నిరంతరం పటిష్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము అన్నారు. హైదరాబాద్ లోని శిల్పారామం లో కోటి దీపోత్సవానికి విశిష్ట అతిథిగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరయ్యారు. కోటి దీపోత్సవం వేదికగా భక్తులను ఉద్దేశించి రాష్ట్ర పతి ముర్ము ప్రసంగించారు. దీపాలతో ప్రతి కార్యక్రమా న్ని ప్రారంభించడం మన సంప్రదాయమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. కోటి దీపోత్సవంలో పాల్గొ నడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. కార్తీక మాసంలో అందరూ శివున్ని కొలుస్తారన్నారు. అసత్యంపై సత్యం గెలిచిన పండగ ఇది అని.. తెలుగు నేలపై కార్తీక మాసం వేళ కోటి దీపోత్సవం చేయడం ఎంతో ఆనందమని హర్షం వ్యక్తం చేశారు. అందరూ ఒక్కటై దీపాలు వెలిగించడం ఏకత్వాన్ని సూచిస్తుందని కోటి దీపోత్సవం వేదికపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.అంతకు ముందు కోటి దీపోత్సవానికి విశిష్ట అతిథిగా హాజరైన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో పాటు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పాల్గొన్నారు. వారితో పాటు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మంత్రి సీతక్క కోటి దీపోత్సవంలో పాల్గొన్నారు. కోటి దీపోత్సవ వేడుకలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దీప ప్రజ్వలన చేశారు. కోటి దీపోత్సవంలో పూరీ జగన్నాథునికి రాష్ట్రపతి ముర్ము ప్రత్యేక పూజలు చేశారు. యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామికి రాష్ట్రపతి పట్టువస్త్రాలు సమర్పించారు. తొలి కార్తీక దీపాన్ని రాష్ట్రపతి వెలిగించారు..

# ఘనంగా టి.జే.ఎం.యు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం చుంచుపల్లి మండల పరిధిలోని. బాబు క్యాంపు లోని ఫ్రిడ్జు బేకరీ యందు తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు,ఐ ప్రభాకర్ రావు జన్మదిన వేడుకలను భద్రాద్రి కొత్తగూడెం జర్నలిస్టు మీడియా యూనియన్ జిల్లా అధ్యక్షులు,కురిమెళ్ళ శంకర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ మీడియా యూనియన్ ని వ్యవస్థాపకులు పోరాటం జర్నలిజం వృత్తికే వన్నెతెచ్చారని యూనియన్ ఏర్పాటు చేసినప్పటి నుండి ప్రభుత్వంపై పాత్రికే పాత్రికేయుల సంక్షేమం కోసం, అనేక సభలు సమావేశాలు నిర్వహిస్తూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుపోతూ,తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ ని, రాష్ట్రవ్యాప్తంగా వ్యాప్తింపజేస్తూ,నేషనల్ యూనియన్ జర్నలిజం ఆఫ్ ఇండియా అనుబంధంగా ఏర్పాటు చేసి బలమైన కమిటీలు వేస్తూ పాత్రికేయ సంక్షేమం కోసం, పాటుపడుతున్నారని వారికి భగవంతుడు ఆయురారోగ్యాలు కల్పించాలని,ఈ సందర్భంగా తెలియజేశారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కొప్పుల రమేష్,చీఫ్ అడ్వైజర్ గుమలాపురం సత్యనారాయణ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల పాల్గొన, జిల్లా జాయింట్ సెక్రెటరీ నరసింహారావు,నియోజకవర్గ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, పట్టణ అధ్యక్షులు ఇంకా తదితర పాత్రికేయ మిత్రులు పాల్గొని విజయవంతం చేశారు.

## గాయత్రి విద్యా నికేతన్ విద్యార్థినులకు ప్రశంసా పత్రాలు..

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



దిభారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ డైమండ్ జూబ్లీ వేడుకలలో భాగంగా తెలంగాణ స్టేట్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 9 వ తేది నుండి 11 వ తేది వరకు హైదరాబాద్ లో నిర్వహించిన స్టేట్ మినీ జంబోరి లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యా నికేతన్ కి చెందిన 9 వ తరగతి విద్యార్థినులు గైడ్స్ చంద్రకారి లయవర్ధిని, పొలవేని విష్ణుప్రియ లు పాల్గొని ప్రశంసా పత్రాలు పొందినట్లు గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో బాల్యం నుండే సేవా గుణాన్ని, దేశ భక్తిని పెంపొందించాలనే ఒక మంచి ఆశయంతో మా పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మేము ఆశించిన దాని కన్నా ఎక్కువ సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు స్కౌట్స్ అండ్ గైడ్స్ గా తమ పేర్లను నమోదు చేసుకొని పలు సందర్భాలలో తమ సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రశంసా పత్రాలు సాధించిన ఇరువురు గైడ్స్ ని, గైడ్ కెప్టెన్ స్రవంతి లను పెద్దపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. ప్రవీణ్ కుమార్ అభినందించి, వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంపొందించాలి ...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

కాఫీ విత్ టీచర్స్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులలో ఉపాధ్యాయులు ఆత్మవిశ్వాసం పెంపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పాలకుర్తి ఎలిగేడు మండలాల ఉపాధ్యాయులతో నిర్వహించిన కాఫీ విత్ టీచర్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి ప్రోత్సహించే ఉపాధ్యాయులు ప్రశంసనీయులని కలెక్టర్ అన్నారు. పాఠశాలకు హాజరైన విద్యార్థులలో ఉన్న ఆత్మ న్యూణ్యత భావాన్ని తొలగించి వారిలో విశ్వాసం కలిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల మేలు కోసం ఉపాధ్యాయులు చేస్తున్న శ్రమ ను జిల్లా యంత్రాంగం గుర్తిస్తుందని, బాగా పని చేసే ఉపాధ్యాయులకు సిబ్బందికి జిల్లా యంత్రాంగం ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, జిల్లా అకాడమిక్ అధికారి పీఎం షేక్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## మేఘన్న చేయూత



ప్రజా గొంతుక పెబ్బేరు

ఇటీవల పక్షవాతనికి గురైన డీలర్ బీసన్న కు కాంగ్రెస్ నాయకుల అండగా నిలిచారు వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మన ఎమ్మెల్యే గౌ శ్రీ తుడి మెగా రెడ్డి గారుకూడా పార్టీ నుంచి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు పక్షవాతనికి గురై కాలు చేతులు నోరు పడిపోయినాయి కావున కావాలి గోవింద్ నాయుడు న్యాయవాది వారు పరామర్శించి వారికీ 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు ఈ కార్యక్రమంలో వెంకటయ్య. బలరాం. జక్కుల ఆంజనేయులు.. డీలర్ సహదేవుడు.. యాదయ్య.. శ్రవణ్..జాలివాలా మన్యం.. పుట్ట తిరుపతయ్య.. రామకృష్ణ.. నాగరాజు.. కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు యువకులు పెద్దలు పాల్గొన్నారు..

## మొండి బకాయి ఉన్నరైతులు బ్యాంకు ను సంప్రదించగలరు

ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ మల్లేష్

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట నవంబర్ 22

గోరి కొత్తపల్లి మండల కేంద్రంలోని ఏపీజీవీబీ బ్యాంకు బ్రాంచ్ లో గతంలో రుణాలు తీసుకున్న, మొండి బకాయి ఉన్న రైతులు బ్యాంకును సంప్రదించి ఆ రుణాల యొక్క స్థితిగతులను బట్టి సెటిల్మెంట్ చేసుకోవాల్సిందిగా మేనేజర్ మల్లేష్ ఒక ప్రకటనలో తెలిపారు రుణం కట్టలేని, చనిపోయిన వారు ఎవరైనా ఉంటే బ్యాంకు ను సంప్రదించవలసిందిగా కోరారు. ఈ అవకాశం కొద్దిరోజులు మాత్రమే ఉందని మండలంలోని వివిధ గ్రామాల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ కిరణ్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## దరిపల్లి(డేర్) కళాశాలకు మంజూరైన నేషనల్ క్యాడెడ్ కార్ప్స (ఎన్సీసీ)



ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం

దరిపల్లి విద్యాసంస్థలలో భాగమైన దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డేర్ కళాశాల) సత్యనారాయణపురం ఖమ్మం కళాశాలకునేషనల్ క్యాడెడ్ కార్ప్స (ఎన్సీసీ) ఎన్సీసీ ఖమ్మం విభాగం వారు మంజూరు చేయటం జరిగిందని దరిపల్లి విద్యాసంస్థల అధినేత డాక్టర్ దరిపల్లి కిరణ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేసినారు.

తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత ను మర్యాదపూర్వకంగా కలిసిన పెద్దపల్లి బి ఆర్ ఎస్ పార్టీ దాసరి ఉష



## చేప పిల్లలను పంపిణీ చేయాలని కలెక్టర్ కు వినతి పత్రం



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లాలోని చెరువులలో చేప పిల్లలను పంపిణీ చేయాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కు జిల్లా మత్స సహకార సంఘాల చైర్మన్ పాశం సంజయ్ బాబు కోరారు. జిల్లా కలెక్టర్ కు మనవి చేస్తూ ఈ 2024 2025 సంవత్సరానికి గాను చేప పిల్లల సరఫరా కొరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో టెండర్ వేయడం జరిగింది. మొత్తం 1.5 కోటి 50 లక్షలకు చేప పిల్లల సప్లై కొరకు టెండర్ వేయడం జరిగింది. అయితే కేవలం 70 లక్షలకు మాత్రమే టెండర్ ఖరారు చేయడం జరిగింది 1.50 లక్షలకు గాను 57 లక్షలు 80-100 ఎంఎం సైజు చేప పిల్లలు 13 లక్షలకు 35- 45 ఎం ఎం సైజ్ చేప పిల్లలు మాత్రమే ఖరారు చేయడం జరిగింది. మిగతా 87 లక్షల 35-40 ఎంఎం సైజు చేప పిల్లల కొరకు కమిషన్ కార్యాలయం నుండి కేటాయింపు జరగలేదు. యాదాద్రి జిల్లాలో దాదాపు 400 చెరువులలో చేప పిల్లలు ఇంతవరకు వేయలేదు దీనివలన జిల్లాలోని మత్స్యకారులకు తీవ్ర ఆర్థిక నష్టం జరుగుతుంది కాబట్టి జిల్లా కలెక్టర్ యాదాద్రి జిల్లాలో మత్స్యకారులను ఆదుకొని వెంటనే మిగతా చేప పిల్లల సరఫరా కొరకు మత్స్య కమిషనర్ ద్వారా చర్య తీసుకోగలరని మా యొక్క మనవి.ఈ కార్యక్రమంలో రాములు శ్రీశైలం స్వామి సురేష్ కుమార్ విజయ్ కుమార్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కరాటే టోర్న మెంట్లో విజయ భేరి మోగింగించిన శీ శ్లోక స్కూల్ విద్యార్థులు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:షేక్ షాకీర్: హాలియా:నవంబర్:22

10-11-2024 ఆదివారం షాటోఖాన్ జే కే ఏ 63వ రాష్ట్ర స్థాయి కరాటే టోర్నమెంట్ లో విజయ భేరి మోగించిన శ్రీ శ్లోక స్కూల్ విద్యార్థులు. వీరు 7 స్వర్ణ పథకాలను మరియు 2 వెండి పథకాలను సాధించారు. 1) బి మహతి (తండ్రి) రాంబాబు గోల్డ్ 2) బి జ్ఞానేశ్వర్ (తండ్రి) రాంబాబు - గోల్డ్ 3) బి కనిష్క (తండ్రి) సతీష్ - గోల్డ్ 4) ఆర్ సాత్విక్ (తండ్రి) శ్రీనివాస్ - సిల్వర్ 5) ఆర్ రిత్విక్ (తండ్రి) శ్రీనివాస్- గోల్డ్ 6) యన్ అపూర్వ (తండ్రి) మల్లేష్- గోల్డ్ 7) సి హెచ్ సాన్విక (తండ్రి) శివ చెన్న రెడ్డి - గోల్డ్,సిల్వర్వీరిని స్కూల్ చైర్మన్ కుకుడాల ఆంజనేలు, అకడమిక్ డైరెక్టర్ విల్సన్ డేవిడ్, ప్రిన్సిపాల్ కుమారి ఫాకేహ సిద్ధికి, మరియు కరాటే మాస్టర్ కే సైదులు వీరిని అభిన%శీ%దించారు. ప్రస్తుతం ఉన్న కాలం లో ఆడపిల్లలకు కరాటే చాలా అవసరం అని తెలిపారు.

## మానేరు పై వంతెన నిర్మాణానికి కేంద్రమంత్రికి వినతి

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :



పెద్దపల్లి జిల్లా పరిధిలోని మానేరు నదిపై ఓదెల మండలంలోని కనగర్తి మరియు వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామాల మధ్య ప్రజల సౌకర్యార్థం వంతెన నిర్మించాలని కోరుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ వంతెన నిర్మాణంతో పెద్దపల్లి - కరీంనగర్ జిల్లాల అనుసంధానం తో పాటు హుజురాబాద్, హుస్నాబాద్ పట్టణాల మీదుగా హైదరాబాద్ కు దూరం తగ్గి వివిధ గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం ఏర్పడుతుందని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. మడక మాజీ ఎంపీటీసీ ఆవుల ముత్తయ్య పటేల్ సారథ్యంలో కనగర్తి ,మల్లారెడ్డిపల్లి, కన్నాపూర్ గ్రామాల మాజీ సర్పంచులు మరియు ఓదెల మండలం బీజేవైఎం అధ్యక్షుల సంతకాలతో రూపొందించిన వినతి పత్రాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ కు సమర్పించారు.

## నూతన డిజైర్ కార్ ను ప్రారంభం చేసిన ఎస్ఐ ఆరోగ్యం

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్




జమ్మికుంట పట్టణంలోని వరుణ్ మోటార్స్ మారుతి సుజుకి షోరూంలో నూతన మోడల్ మారుతి డిజైర్ కారును జమ్మికుంట పట్టణ ఎస్సై ఆరోగ్యం ప్రారంభం చేసి కేక్ కట్ చేయడం జరిగింది. మేనేజర్ భగవాన్ రెడ్డి కారు చాలా బాగుంది అని కొత్త ఫీచర్లతో సన్ రూఫ్ తో వచ్చిన డిజైరు పనితీరును వివరిస్తూ దాని ఫ్యూచర్ల గురించి ఎస్ఐ ఆరోగ్యం కు మరియు బ్యాంకు మేనేజర్లకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మారుతి సుజుకి షోరూంసేల్స్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, శివ, రమ్య, మరియు సిబ్బంది లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు కుల గణన



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని దేవలమ్మ నాగవరం గ్రామములో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కులాల సర్వేను ప్రతిష్టాత్మకంగా తీసుకొని కుల గణన సర్వే ను అధికారులు నిర్వహిస్తున్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి సమాచారం తీసుకుని కుల గణన సమాచారాన్ని పొందుపరుస్తున్నారు గ్రామాల్లోని ప్రతి ఒక్కరు కులగణన సర్వేలో పాల్గొని తమ యొక్క సమాచారాన్ని ఇవ్వవలసిందిగా అధికారులు కోరుతున్నారు. ఈ సర్వేలో సర్వే అధికారి మహమ్మద్ ఖాజా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకల్లో భాగంగా ఈ రోజు హనుమకొండ జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి దివ్యాంగుల ఆటల పోటీలను ప్రారంభించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి కడియం కావ్య గారు.

# ప్రపంచ ఆంటి మైక్రోబియల్ నిరోధకత ఏఎంఆర్ అనే అంశం పైన...
# వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి అన్న ప్రసన్న కుమారి

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం పెద్దపల్లి యందు ప్రపంచ ఆంటి మైక్రోబియల్ నిరోధకత ఏఎంఆర్ అనే అంశం పైన ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ జి అన్న ప్రసన్న కుమారి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఈ విధంగా తెలియజేశారు.ప్రపంచ ఆంటి మైక్రోబియల్ నిరోధకత ఏఎంఆర్ వారోత్సవాలను నవంబర్ 18 నుండి 24 వరకు నిర్వహిస్తూ వివిధ అవగాహన కార్యక్రమములను చేపట్టుచున్నాము. ఆంటి %-% మైక్రోబియల్ నిరోధకత అనగా సూక్ష్మజీవులు (బాక్టీరియా, వైరసులు, ఫంగస్, పరాన్న జీవులు) ఇన్ఫెక్షన్లను నయం చేయడానికి ఉపయోగించే మందులకు నిరోధకతను పెంచుకోవడాన్ని ఆంటి %-% మైక్రోబియల్ నిరోధకత అని అంటారు. ఇవి నాలుగు రకాలుగా ఉన్నవి. అవిబ్యాక్టీరియల్ రిసిస్టేన్స్ ఉదా. టి.బి వైరల్ రెసిస్టేన్స్ ఉదా. హెచ్. ఐ.వి., ఇన్ ఫ్లూయెంజాఫంగల్ రెసిస్టెన్స్ ఉదా. క్యాండికా పరాన్న జీవుల నిరోధకత ఉదా. మలేరియాఈ నిరోధకతకు కారణాలు ఆంటి బయాటిక్స్ ఎక్కువగా వినియోగించడం సరిపడిన మోతాదు వాడకపోవడం మరియు చికిత్స పూర్తికాలం వాడకపోవడం క్రొత్త ఆంటిబయాటిక్స్ లను అభివృద్ధి చేయకపోవడం వైరల్ వ్యాదులకు అంటి బయాటిక్స్ వాడడంఇన్‌ఫెక్షన్ సోకకుండా జాగ్రత్తలు తీసుకోకపోవడంవ్యాధి నిరోధక టీకాలను వేయించుకోకపోవడంఈ ఆంటి మైక్రోబియల్ నిరోధకత ఏర్పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు నివారణ మరియు నియంత్రణఇన్ ఫేక్షన్ లు సోకకుండా చేతులను పరిశుభ్రంగా కడుక్కొనుట సబ్బుతో మరియు నీటితో చేతులను ఈ క్రింది కార్యక్రమములలో ప్రతిసారి శుభ్రపరచుకోవాలిఆహారము తయారుచేసే ముందు ఆహారము భుజించుటకు ముందుమల విసర్జన తరువాతచేతులు మురికి ఉన్నప్పుడువ్యాధి నిరోధక టీకాలను వేయించుకోవడం అవసరం లేనప్పుడు ఆంటి బయోటిక్స్ వాడవద్దు డాక్టర్ సలహా మేరకు మాత్రమే ఆంటి బయాటిక్స్ వాడాలి.డాక్టర్ సూచించిన పూర్తికాలం ఆంటి బయోటిక్స్ వాడాలిపాత ప్రిస్క్రిప్షన్ ను ఉపయోగించవద్దు తగిన మోతాదు మాత్రమే వాడాలిప్రత్యమ్నాయంగా వేరే ఆంటి బయోటిక్స్ వాడరాదుసాధారణ జలుబు, ఫ్లూ, ముక్కు కారటం లేదా వైరల్ ఇన్ఫెక్షన్ కోసం ఆంటి బయోటిక్స్ వాడరాదు పరిశుభ్రత పాటించుట మరియు పరిశుభ్రమైన పరిసరాలు ఉండునట్లు చూసుకోవాలి ఆరోగ్యాన్ని కాపాడే, రోగులను రక్షించే సూక్ష్మజీవులు మన శరీరంలో అవసరం కావున అనవసరంగా ఆంటి బయోటిక్స్ వాడరాదు. మంచి పోషక ఆహారాలు తీసుకోని రోగనిరోధకతను పెంచుకోవాలి.ఒకరికిచ్చిన ఆంటి బయోటిక్స్ ఒకరు వాడరాదు ఇతర సమాచారముఈ నిరోధకత ఎవరికైనా రావచ్చును, ఏ వయస్సులోనైనా రావచ్చునుఈ నిరోధకత పశువులు, చేపలు మరియు వ్యవసాయరంగంపై కూడా ప్రభావము చూపించును.నూతన ఆరోగ్య రక్షణ అనునది ప్రభావవంతమైన ఆంటి బయోటిక్స్ లేకుండా సాధ్యం కాదు. అని తెలిపారు.

## ఆర్ .ఏం. పీ, పి. ఎం. పిలకు అవగాహణ నిర్వహించిన...

వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి. అన్న ప్రసన్న కుమారి
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



ప్రపంచ ఆంటీ మైక్రోబియల్ నిరోధకత వారోత్సవాలలో భాగంగా పెద్దపల్లి జిల్లాలోని ఆర్ .ఏం. పీ, పి. ఎం. పి లకు అవగాహణ కార్యక్రమంను జిల్లా అధికారుల సమీకృత కార్యాలయము లోని సమావేశ మందిరంలో నిర్వహించామని అని డాక్టర్ జి. అన్న ప్రసన్న కుమారి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, పెద్దపల్లి అన్నారు.ఈ సందర్భంగా వ్యాధి నిరోధకత ఎలా ఏర్పడుతుందో వివరించి, ఆంటీ మైక్రోబియల్ నిరోధకత రాకుండా ఎలాంటి జాగ్రత్తలు పాటించాలో వివరించారు.ముఖ్యంగా ఆంటి బయాటిక్స్ ఎప్పుడు ఇవ్వాలి మరియు ఎప్పుడు ఇవ్వకూడదో తెలుసుకొని ఉండాలి ఆంటి బయాటిక్ నిరోధకత నుండి మీరు, మీ రోగి మరియు మీ కుటుంబమును రక్షించుకొనుటకు జాగ్రత్తలు తీసుకొనుట.ఆంటి బయాటిక్స్ బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ చికిత్స కు మాత్రమే వాడాలి. వీటిని వైరస్ ఇన్ఫెక్షన్స్ చికిత్సకు వాడరాదు మరియు మీ రోగికి ఎందుకు వాడకూడదో చెప్పాలి. ఆంటీ బయాటిక్స్ వాడేముందు సరియైన వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి.వ్యాదికి సరియైన ఆంటి బయాటిక్స్, సరియైన మోతాదు, సరియైన వ్యవది వరకు ఇవ్వాలిప్రజలు నిర్దేశించిన వ్యాది నిరోధక టీకాలు తీసుకునేలా ప్రోత్సహించాలి.రోగిని తరలించినప్పుడు ఆంటి బయాటిక్స్ నిరోధకత ఇన్ఫెక్షన్లు సోకకుండా జాగ్రత్త వహించాలి.రోగులకు వారి ద్వారా వ్యాది వ్యాప్తి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలి.ప్రస్తుతమున్న అవుట్ బ్రెక్స్ (ప్రభావిత వ్యాదులు) పై సమాచారం అందించాలి. ఆరోగ్య సేవకులు సేవ అందించినప్పుడు సోకే ఇన్ఫెక్షన్ ( హెల్త్ కేర్ అసోసియేటేడ్ ఇన్ఫెక్షన్స్) వలన ఆంటి బయాటిక్ నిరోధకత వస్తుంది ఇది చికిత్స చేయటం కష్టం. అందుకు జాగ్రత్త వహించాలి అని అన్నారు.ఈ సమావేశం లో ప్రోగ్రాం అధికారులు డా. కె. వి. సుధాకర్ రెడ్డి, డా. బి. శ్రీరాములు, ఆర్. ఎం. పి., పి. ఎం. పి. ల అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు అజీజ్, అధ్యక్షుడు శ్రీనివాస్ మూర్తి, జనరల్ సెక్రటరీ రవీందర్ రెడ్డి, ట్రెజరర్ టి.శంకర్, ప్రచార కార్యదర్శి ఆర్. శంకర్. డివిజన్ అధ్యక్షులు, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## వినతి పత్రాల అందజేత

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:




ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విశారదన్ మహారాజ్ గారి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న జిల్లా,మండలాల అధికారులకు వినతి పత్రాల అందజేత కార్యక్రమంలో భాగంగా నేడు 22.11.2024 వరంగల్ జిల్లా గీసుగొండ మండల కేంద్రంలో "విద్యా, వైద్యం, ఉపాధి, ఇల్లు, భూమి" అనే ఈ 5 డిమాండ్ లను ప్రజలకు ఉచితంగా అందించాలని మండల తహసీల్దార్ ఆఫీస్ లో జూనియర్ అసిస్టెంట్ (%వీ=ా% గారు, %ణు% గారు లేనందున) రాజు గారికి ధర్మ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు మరియు గీసుగొండమండల ఇంచార్జి సిలువేరు. రవి గారి నేతృత్వం లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు నమి%శీ%డ్ల.హరికృష్ణ,సిలువేరు.సుమన్, సిలువేరు.దేవా,ఐత.వంశీకృష్ణ మరియు %ణ్రా% అభిమానులు గుర్రం.యశ్వంత్,కొమ్ముల అరవింద్ స్వామి,మరియు గొర్రెకుంట గ్రామ యువకులు ల్యాదల్ల.ప్రశాంత్,కంజర్ల. అరుంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను దగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట
నవంబర్ 22



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోరైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తున్నదని భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణ రెడ్డి ఆరోపించారు శుక్రవారం గోవిందపురం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దాసి శ్రావణ్ కుమార్ స్వాతిల కుమార్తె వర్షిని నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ భూసేకరణ కు వ్యతిరేకంగా రైతులు తిరగబడితే వారిని పోలీసులు తీవ్రంగా కొట్టారని అన్నారు. మాజీ శాసనసభ్యున్ని అన్యాయంగా అరెస్టు చేయడం దారుణం అన్నారు. కొంతమంది రైతులను కూడా జైలుకు పంపించిన దుర్మార్గ పాలన రేవంత్ రెడ్డి ది అని అన్నారు. మహబూబాబాద్ లో ధర్నాకు పర్మిషన్ లేకుండా చేసినట్లు తెలిపారు. చివరికి కోర్టును ఆశ్రయిస్తే పర్మిషన్ ఇచ్చినట్టు తెలిపారు. కనీసం నిరసన తెలిపే అధికారం లేకుండా చేస్తున్నారని అన్నారు. ప్రతిపక్ష పార్టీలను ఇబ్బంది పెడితే ప్రజలే ప్రతిపక్షం అవుతారని హెచ్చరించారు. పరిపాలన మీద దృష్టి పెట్టాలె తప్ప, ప్రతిపక్ష పార్టీలను టార్గెట్ చేయడం సరికాదన్నారు. మాజీ సర్పంచులు బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎప్పుడు నెరవేరుస్తారో అని ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మారపల్లి నందం, మాజీ సర్పంచ్ ప్రసాద్, మాజీ ఉప సర్పంచ్ దైనం పెల్లి సుమన్, యూత్ అధ్యక్షులు మోహన్, నాయకులు లక్ష్మారెడ్డి, పోతు రమణారెడ్డి కరుణ్ బాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపార అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు రూపొందించాలి...జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

వారం రోజులలో వీ- హబ్ ప్రతినిధుల పర్యటన
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :









స్వశక్తి మహిళా సంఘాల చే ఏర్పాటు చేసే వ్యాపారాల అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని పట్టణంలోని ఏ.ఎల్.ఆర్ కన్వెన్షన్ హల్ లో మహిళా సంఘాల తో వీ-హబ్ సీఈఓ పి.సీత , ఇతర ప్రతినిధులు నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళలకు వివిధ రంగాల్లో ఉన్న ప్రావీణ్యం, మహిళా సంఘాలకు ఉన్న అవసరాలు మొదలగు వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మహిళా సంఘాల అవసరాలు తెలుసుకున్న వీ-హబ్ బృందాలు మరో వారం రోజుల్లో మరో సారి పర్యటించి ఒక్కొక్క సంఘంతో నేరుగా ఇంట్రాక్ట్ అవుతూ వ్యాపార అభివృద్ధికి పాటించాల్సిన సమగ్ర ప్రణాళికలు రూపొందిస్తారని అన్నారు. మంథనిలోని మహిళా సంఘాలు ఆదర్శంగా నిలుస్తూ వ్యాపారాలు లాభసాటిగా చేయాలనే ఉద్దేశంతో వారికి అవసరమైన సహాయ సహకారాలు, మార్కెటింగ్ సౌకర్యం మొదలగు అంశాలలో శిక్షణ అందించేందుకు వీ- హబ్ కృషి చేస్తుందని అన్నారు.జిల్లాలోని స్వశక్తి మహిళా సంఘాలకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ఏర్పాటు చేసే వ్యాపారాలకు మంచి మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా పని చేయాలని అన్నారు.వీ-హబ్ ప్రతినిధులు అందించే సహకారాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని, మన జిల్లాలో మహిళా సాధికారత దిశగా మనమంతా పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వీ-హబ్ పోషకులు జహీద్ అక్తర్ షేక్, ముఖ్య సంపాదకులు సజ్జ ఉహ, సభ్యులు ప్రసన్న శ్రీరామ్ ,సాయిరాం, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లగచర్లలో ప్లాన్ ప్రకారమే కలెక్టర్‌పై దాడి

లగచర్లకు అధికారులను కావాలనే తీసుకెళ్లారు యూత్ కాంగ్రెస్ తాలూకా జనరల్ సెక్రెటరీ ఎన్.జానకిరామ్ నాయక్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



లగచర్లలో కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై ప్లాన్ ప్రకారమే దాడి జరిగిందని యూత్ కాంగ్రెస్ తాలూకా జనరల్ సెక్రెటరీ ఎన్.జానకిరామ్ నాయక్ అన్నారు.బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, సురేశ్ కావాలనే అధికారులను అక్కడకు తీసుకెళ్లి, దాడి చేయించారని ఆరోపించారు.శుక్రవారం యూత్ కాంగ్రెస్ తాలూకా జనరల్ సెక్రెటరీ ఎన్.జానకిరామ్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.కలెక్టర్, అధికారులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు.లగచర్లలో 4 నెలల నుంచే దాడికి ప్లాన్ చేశారని, కలెక్టర్‌ని ఒప్పించి తండాకు తీసుకురావాలని సురేశ్‌కి కేటీఆర్ చెప్పాడని యూత్ కాంగ్రెస్ తాలూకా జనరల్ సెక్రెటరీ ఎన్.జానకిరామ్ నాయక్ ఆరోపించారు. రెండో టీమ్ కలెక్టర్‌ని చంపాలని ప్లాన్ చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిని కూడా చంపాలన్న ఉద్దేశంతో ఆయనను నిర్బంధించారని చెప్పారు. కేటీఆర్ ఆదేశాలతోనే ఈ దాడి చేశానని రిమాండ్ రిపోర్ట్‌లో నరేందర్ రెడ్డి స్పష్టం చేశారని ఆయన గుర్తుచేశారు. సీఎం రేవంత్ రెడ్డికి చెడ్డ పేరు తేవలన్న ఉద్దేశంతోనే లగచర్లలో కుట్ర పన్ని దాడి చేశారని యూత్ కాంగ్రెస్ తాలూకా జనరల్ సెక్రెటరీ ఎన్.జానకిరామ్ నాయక్ ఆరోపించారు. ఈ ఘటనలో కేటీఆర్, నరేందర్ రెడ్డి కుట్రదారులని ఆయన ఆరోపించారు. వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. లగచర్ల ఘటనతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్ రెడ్డిని, మహారాష్ట్ర ఎన్నికలు ప్రభావితం అయ్యేలా కేటీఆర్ కుట్రలు చేశారని ఆయన ఆరోపించారు.

## భారతీయ జనతా పార్టీ శిల్పారామంలో
### ప్రదర్శనశాలను సందర్శించిన హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్: నవంబర్:22భారతీయ జనతా పార్టీ శిల్పారామంలో ప్రదర్శనశాలను సందర్శించిన హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గౌతమ్ రావు రాష్ట్ర గిరిజన మోర్చా మహిళా కన్వీనర్ బానోత్ జ్యోతి నాయక్ ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్ గారు, సందీప్ ,ఉపాధ్యక్షులు కిలారి మనోహర్ మరియు. కమిటీ సభ్యులు పాల్గొన్నారు



## 1 కోటి 93 లక్షల 49 వేల రూపాయల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు

## శంకుస్థాపనలు చేసిన... ఎమ్మెల్యే విజయరమణ రావు










ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని రైల్వే స్టేషన్ రోడ్డు, సాయినగర్, శ్రీ చైతన్య కాలనీ పరిధిలోని 4,9వ వార్డులల్లో టి యు ఎఫ్ ఐ డి సి ప్యాకేజి – 5 ద్వారా 1,93,49,000 /– రూపాయల ఒక కోటి తొంబై మూడు లక్షల నలభై తొమ్మిది వేల నిధులతో సిసి రోడ్లు ,డ్రైనేజీ పనుల నిర్మాణం కోసం స్థానిక నాయకులతో కలిసి శంఖుస్థాపనలు చేసిన పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణ రావు ముందుగా పలు వార్డుల ప్రజలు, నాయకులు ఎమ్మెల్యే ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎరుకల కల్పన రమేష్, కొంతం రాజేశ్వరి, తాడురి పుష్పలత శ్రీమాన్, ఎండి సర్వర్, నదీమ్, నూగ్గిళ్ల మల్లయ్య,భూతగడ్డ సంపత్, సుభాష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు, వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాల్లో పాల్గొన్న


## మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు





ప్రజా గొంతుక పాపన్నపేట,:గిరిజనుల దసరా ఉత్సవాల్లో భాగంగా పాపన్నపేట మండలం లోని మొదల కుంట తండాకి చెందిన కాంగ్రెస్ కార్యకర్త శంకర్ నాయక్ ఆహ్వానం మేరకు శుక్రవారం జరిగిన ఉత్సవాల్లో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పాల్గొన్నారు. మొదల కుంట తండాలోని ఆలయంలో జగదాంబ మాత ను,సేవా లాల్ మహారాజ్ ను దర్శించుకున్నారు. అనంతరం శంకర్ నాయక్ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. తదనంతరం ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు.ఇందులో భాగంగా కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,గోవింద్ నాయక్,ఆకుల శ్రీనివాస్,డీసీసీ, అధికార ప్రతి నిది,శ్రీకాంత్ అప్ప,మాజీ కో అప్షన్ సభ్యులు ఎండీ గౌస్,కాంగ్రెస్ పార్టీ సినియర్ నరేందర్ గౌడ్,ప్రవీణ్ గౌడ్,గణేష్,లక్ష్మణ్ విట్టల్,ఆబేద్ హుస్సేన్,గిరిజన సోదరులు తదితరులు ఉన్నారు.

# సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయం









ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయం అని జనగామ డి సి సి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు.జనగామ జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, జిల్లెల్ల సిద్ధారెడ్డి సతీమణి స్వర్గీయ జిల్లెల్ల అరుణ జ్ఞాపకార్థం స్ట్రీట్ కాజ్ గ్రేట్ స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతోరూ.8 లక్షల విలువగల వస్తువుల పంపిణీ కార్యక్రమాన్ని జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జిల్లెల్ల సిద్ధారెడ్డి తో కలిసి ప్రారంభించారు . ప్రభుత్వ దవాఖానాలో బెడ్లు, గ్లూకోజ్ స్టాండ్లు, వీల్ చైర్లు,ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిరాక్స్ మిషన్,వాటర్ ప్లాంట్, గ్రామపంచాయతీకి 80 స్ట్రీట్ లైట్లు, రూ.8 లక్షలు విలువచేసే వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశం గొప్పదని, ప్రజలకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నెన్నో చేయాలని కోరారు. ఈ సందర్భంగా సిద్ధారెడ్డి మాట్లాడుతూ బచ్చన్నపేట గ్రామ ప్రజలకు సేవ చేయాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం ప్రారంభించినమని, రానున్న రోజుల్లో ఇంకా చాలా కార్యక్రమాలు చేస్తామని దీనికి కొమ్మూరి ప్రతాపరెడ్డి స్ఫూర్తి అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లు శివరాజ్ యాదవ్, నల్ల నాగుల శ్వేతా వెంకన్న, చెంచారపు శ్రీనివాసరెడ్డి, బచ్చన్నపేట సీనియర్ నాయకులు బాలకిషన్ గౌడ్, జంగిటి విద్యనాథ్, నిడిగొండ శ్రీనివాస్, పిన్నింటి నారాయణరెడ్డి, జంగిటి నరేష్, ఆముదల మల్లారెడ్డి,ఎండి మసూద్, గ్రామ శాఖ అధ్యక్షులు కోడూరి మహాత్మాచారి,అక్కిరెడ్డి శ్రీధర్, శ్రీధర్ రెడ్డి, గణపురం నాగేష్, నాయకులు గుర్రపు బాలరాజు, జ్యోతి భాస్కర్,వేముల బాలరాజు, నల్ల మహేందర్, ఎద్దు హరీష్, దిడిగా రమేష్,అల్వాల రమేష్, చేవుల రాజేష్, బోయినికొండ స్వామి,పర్వతం యాదగిరి, సిరిపాటి రామదాసు,చింతల కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.